

జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159

KADILIMCHE VAARTHA Telugu daily
# కదిలించే వార్త
తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 05 సంచిక : 334 పేజీలు : 08, వెల రూ. 5రూ/ గురువారం - 08 - మే - 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar. Warangal. Khammam. Nalgonda. Nizamaba

## ఆపరేషన్ 'మేఘదూత్ నుంచి సిందూర్ ' వరకు!




జమ్మూకశ్మీర్ : జమ్మూకశ్మీర్‌పై దశాబ్దాలుగా వివాదాన్ని కొనసాగిస్తున్న పాకిస్థాన్ .. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ భారత్‌పై ఉగ్రమూకలను ఉసిగొల్పుతున్న సంగతి తెలిసిందే. వీటికి దీటుగా స్పందిస్తున్న భారత్.. ప్రతీకార దాడులతో బుద్ధిచెబుతున్నప్పటికీ దాయాది దేశం తీరు మారడం లేదు. ఇటీవల పహల్గాంలోనూ పర్యటకులపై ఊచకోతకు పాల్పడింది. ప్రతీకారంగా పాక్ ఉగ్ర స్థావరాలపై భారత్ విరుచుకుపడింది. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో దాడిచేసి పదుల సంఖ్యలో ముష్కర మూకలను మట్టుపెట్టింది. ఈ నేపథ్యంలో గత ఏడు దశాబ్దాల్లో పాక్‌పై- భారత్‌ల మధ్య చోటుచేసుకున్న కీలక సైనిక ఆపరేషన్లను పరిశీలిస్తే..

ఆపరేషన్ సిందూర్..

పహల్గాంలో ఏప్రిల్ 22న అక్కడి పర్యటకులపై దాడి చేసిన ఉగ్రవాదులు.. 26 మందిని ఊచకోత కోశారు.

## బట్టబయలైన పాక్ ఉగ్ర నెట్‌వర్క్



- పాక్ సైన్యం, ఐఎస్ఐల ప్రత్యక్ష మద్దతుతో ఉగ్ర కార్యకలాపాలు
- లష్కరే, జైషే, హిజ్బుల్ వంటి సంస్థలకు ఆర్థిక, సైనిక సహకారం
- ప్రభుత్వ భవనాల్లో ఉగ్ర శిబిరాలు, శిక్షణా కేంద్రాల నిర్వహణ
- 'ఆపరేషన్ సిందూర్' ద్వారా ఈ ఉగ్ర మౌలిక సదుపాయాల నిర్మూలన
- మురిడ్కే, బహవల్పూర్, కోట్లీ, ముజఫరాబాద్‌లలో ప్రధాన ఉగ్రవాద కేంద్రాలు

మిగతా..2లో

## యుద్ధం ఆపేయండి" మోదీ కాళ్ల మీద పడిన పాకిస్థాన్ ప్రధాని..




- "ఇది మనమంతా గర్వించదగిన సమయం" అని అభివర్ణించారు.
- ఆపరేషన్ సిందూర్‌పై సోషల్ మీడియాలో చర్చ మొదలైంది.
- భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఉన్నారు. పాకిస్థాన్ ప్రధాని మోదీ కాళ్లపై పడుతూ..
- ఆపరేషన్ సిందూర్‌లో అనేక మంది ఉగ్రవాదులు మరణించారు.

## దేశవ్యాప్తంగా 'హై అలర్ట్'
## ఆ రాష్ట్రాల సీఎంలతో అమిత్ షా




- 'ఆపరేషర్ సిందూర్' నేపథ్యంలో దేశంలో హై అలర్ట్
- అమిత్ షా అత్యవసర సమావేశం!
- ముందస్తు జాగ్రత్తగా దేశంలోని పలు ముఖ్య నగరాల్లో భద్రతా బలగాలు భారీగా మోహరించాయి.
- ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం రెడ్ అలర్ట్ జారీ చేసింది.
- సెలవుల్లో ఉన్న సిబ్బందిని వెనక్కి రప్పించాలని పారా మిలిటరీ బలగాలకు అమిత్ షా ఆదేశాలు జారీ చేశారు.

ఢిల్లీ: పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై 'ఆపరేషన్ సిందూర్' పేరుతో మిగతా..2లో

## పాకిస్థాన్ గీత దాటిందన్న నారా లోకేశ్




- చాలా పెద్ద తప్పు చేసిందని వ్యాఖ్య
- వంద పాకిస్థాన్ లకు సమాధానం చెప్పే మన మిస్సైల్ మోదీ అన్న లోకేశ్
- పాక్ పై భారత్ చేసిన దాడిపై ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పందించారు.
- వంద పాకిస్థాన్ లు వచ్చినా భారతదేశంపై మొలచిన గడ్డి కూడా పీకలేరు.

ఢిల్లీ : పహల్గామ్ ఉగ్ర దాడులకు భారత్ ప్రతీకారం తీర్చుకుంది. ఆపరేషన్ సిందూర్ పేరుతో చేపట్టిన ఆపరేషన్ తో

## అట్లుంటది మోదీతోని..
# పాక్‌ను ఎలా ఏమార్చారు?
## ఊహకు అందని రీతిలో.. చెప్పింది చెప్పినట్లుగానే..

జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఏప్రిల్ 22న ఉగ్రదాడి జరిగిన కొన్ని గంటల్లోనే భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పందిస్తూ ఉగ్రవాదులకు తగిన బుద్ధి చెబుతామని ప్రకటించారు. 26 మందిని దారుణంగా చంపిన ఉగ్రవాదుల చర్యలపై దేశ వ్యాప్తంగా ఆగ్రహం పెల్లుబుకింది. పహల్గాం దాడి జరిగినప్పటి నుంచి ఇప్పటివరకు పాకిస్థాన్‌పై అనేక రకాలుగా దౌత్య పరంగా మోదీ చర్యలు తీసుకుంటున్నారు. పాకిస్థాన్‌పై దాడులు చేయడమే కాదు.. పాక్‌కు బుద్ధి చెప్పేందుకు ఇతర మార్గాలూ ఉన్నాయని నిరూపించారు. సింధూ జలాల ఒప్పందం నిలిపివేత, అంతర్జాతీయంగా పాక్‌ను ఎండగట్టడం వంటివి చేశారు. పహల్గాం దాడి జరిగినప్పటి నుంచి పాక్ ఉగ్రవాదులకు గట్టిగా సమాధానం ఇస్తామని భారత్ చెబుతూనే ఉంది. భారత్ చేయబోయే దాడిని తిప్పికొట్టాలన్న ఉద్దేశంతో పాకిస్థాన్ అన్ని ఏర్పాట్లు చేసుకుంది. అయినప్పటికీ, మోదీ వ్యూహం ముందు పాక్ చిన్నబోయింది. భారత్ అంత పెద్ద ఎత్తున ఏకంగా తొమ్మిది ప్రదేశాల్లో దాడులు చేసినప్పటికీ పాక్ ఏమీ



వివరాలు 2లో..

## దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడం ముఖ్యమైన కర్తవ్యమన్న జగన్

### భారత రక్షణ బలగాలకు యావత్‌దేశం అండగా నిలుస్తుంది"




- ఉగ్ర చర్యలను మన రక్షణ దళాలు తిప్పికొట్టాయని వ్యాఖ్య
- ఆపరేషన్ సిందూర్ అనివార్యమైన చర్య అన్న వైసీపీ అధినేత
- "దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడం, ఉగ్రవాదుల దాడుల నుంచి తన పౌరులను రక్షించుకోడం అన్నది దేశానికి అత్యంత ముఖ్యమైన కర్తవ్యం"

## సైనిక బలగాలకు కాంగ్రెస్ పూర్తి మద్దతు: మల్లికార్జున ఖర్గే




- భారత్ సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'ను కాంగ్రెస్ పార్టీ స్వాగతించింది.
- ఉగ్రవాద స్థావరాలపై 'ఆపరేషన్ సిందూర్' పేరుతో సాహసోపేత నిర్ణయం తీసుకున్న భారత
- దేశ రక్షణ, ఐక్యత, స్వేచ్ఛను కాపాడటానికి తమ పార్టీ తరపున సైనికులకు పూర్తి మద్దతు ఇస్తున్నామని వెల్లడించారు.

## ఆపరేషన్ సిందూర్.. పోలీసులకు
# సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు
### దేశ సైన్యంతో మనమంతా అండగా ఉన్నామనే సందేశం

- ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో బుధవారం నాడు సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం
- ఈ సమావేశంలో పలు విభాగాల అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.
- ప్రజల భద్రత దృష్ట్యా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.
- ఉద్యోగులు అంతా ప్రభుత్వానికి అందుబాటులో ఉండాలని చెప్పారు.



వివరాలు 2లో..

హైదరాబాద్: దేశ సైన్యంతో మనమంతా అండగా ఉన్నామనే సందేశం ఇవ్వాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ సమయంలో రాజకీయాలు, పార్టీలకు తావులేదని స్పష్టం చేశారు. అత్యవసర సర్వీస్‌లు



అందించే విభాగాల ఉద్యోగుల సెలవులు రద్దు చేస్తున్నామని ప్రకటించారు. ఉద్యోగులు అంతా ప్రభుత్వానికి అందుబాటులో ఉండాలని చెప్పారు. మంత్రులు, అధికారులు అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

## హైదరాబాద్‌లో ఆపరేషన్ అభ్యాస్..
# మోగనున్న సైరెన్లు




దేశ వ్యాప్తంగా సివిల్ మాక్ డ్రిల్ నిర్వహించనున్నారు.
సాయంత్రం 4 గంటల నుంచి 4.30 గంటల వరకు సివిల్ మాక్ డ్రిల్ నిర్వహించనున్నారు.
హైదరాబాద్‌లోని 4 ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నామని..
ఆపరేషన్ అభ్యాస్' పేరుతో ఈ మాక్ డ్రిల్ నిర్వహించనున్నారు.

# పాకిస్థాన్ గీత దాటిందన్న నారా లోకేశ్

మొదటి పేజి తరువాయి

పాక్, పీవోకేలోని తొమ్మిది ఉగ్ర స్థావరాలను నేలమట్టం చేసింది. ఇందులో జైషే మొహమ్మద్ కేంద్ర కార్యాలయం కూడా ఉంది. ఈ దాడిలో జైషే చీఫ్ మసూద్ అజార్ కుటుంబానికి చెందిన 10 మంది ప్రాణాలు కోల్పోయారు. పాక్ పై భారత్ చేసిన దాడిపై ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఇటీవల అమరావతి సభలో తాను ప్రధాని మోదీ సమక్షంలో చేసిన వీడియోను ఆయన నేడు ఎక్స్ లో పంచుకున్నారు. “పాకిస్థాన్ గీత దాటింది. అమాయకులను చంపింది. చాలా పెద్ద తప్పు చేసింది. ఒక పాకిస్థాన్ కాదు... వంద పాకిస్థాన్ లు వచ్చినా భారతదేశంపై మొలచిన గడ్డి కూడా పీకలేరు. వంద పాకిస్థాన్ లకు సమాధానం చెప్పే ఒక్క మిస్సైల్ మన దగ్గర ఉంది. ఆ మిస్సైల్ ఏంటో తెలుసా? ‘నమో’. గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ గారు” అని లోకేశ్ భావేద్వేగంతో మాట్లాడారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా వీడియోను షేర్ చేశారు.

## దేశవ్యాప్తంగా ‘హై అలర్ట్’- ఆ రాష్ట్రాల సీఎంలతో అమిత్ షా

భారత సైన్యం విరుచుకుపడిన నేపథ్యంలో దేశవ్యాప్తంగా భద్రతా బలగాలు, పోలీసులు అప్రమత్తమయ్యారు. ముందస్తు జాగ్రత్తగా దేశంలోని పలు ముఖ్య నగరాల్లో భద్రతా బలగాలు భారీగా మోహరించాయి. పంజాబ్, రాజస్థాన్‌లో హై అలర్ట్ ప్రకటించారు. ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం రెడ్ అలర్ట్ జారీ చేసింది. పోలీసులు, రక్షణ శాఖ వర్గాలతో సమన్వయం చేసుకొని ముందుకుసాగాలని ప్రజలకు కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని యూపీ డీజీపీ సూచించారు.

సురక్షిత ప్రాంతాలకు తరలింపు

మరోవైపు ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ప్రకటించారు. సరిహద్దు గ్రామాల ప్రజలను ఖాళీ చేయించి, సురక్షిత ప్రాంతాలకు, బంకర్లకు తరలించాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశామన్నారు. జమ్మూలోని భారత సరిహద్దుల్లో భద్రతను కట్టుదిట్టం చేసినట్లు జమ్మూ కశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు. సీఎం ఒమర్ అబ్దుల్లాతో కశ్మీర్‌లో పరిస్థితిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారు. సరిహద్దు ప్రాంతాల్లో నివసించే ప్రజలకు అన్ని భద్రతా చర్యలు కల్పించాలని సైన్యానికి ఆదేశాలు జారీ చేశారు.

ఎమర్జెన్సీ మీటింగ్

అటు ‘ఆపరేషన్ సిందూర్ ‘ నేపథ్యంలో పాక్, నేపాల్ సరిహద్దు రాష్ట్రాల సీఎంలు, డీజీపీలు, ప్రధాన కార్యదర్శులతో కేంద్ర హోంమంత్రి అమిత్ షా అత్యవసరంగా సమావేశమయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన భేటీలో జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, బిహార్ సిక్కిం, పశ్చిమ బెంగాల్ సీఎంలు పాల్గొన్నారు. లద్దాఖ్, జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ‘ఆపరేషన్ సిందూర్’, అనంతర పరిణామాలపై చర్చించనున్నట్టు తెలుస్తోంది. మరోవైపు కేంద్ర హోంశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. సెలవుల్లో ఉన్న సిబ్బందిని వెనక్కి రప్పించాలని పారా మిలిటరీ బలగాలకు అమిత్ షా ఆదేశాలు జారీ చేశారు. దేశంలో అంతర్గత భద్రతను సమీక్షించిన అమిత్ షా ఉన్నతాధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిరంతర నిఘా అవసరమని పేర్కొన్నారు.

## దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడం ముఖ్యమైన కర్తవ్యమన్న జగన్

అమరావతి దేశ సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు, ఉగ్రవాదుల దాడుల నుంచి పౌరులను రక్షించేందుకు చేపట్టే చర్యల్లో భాగంగా ‘ఆపరేషన్ సిందూర్’ వంటివి అనివార్యమని వైఎసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గాల పరిశీలకులు, రీజినల్ కోఆర్డినేటర్లతో సమావేశమయ్యారు. ఈ భేటీకి ముందు కొందరు ముఖ్య నేతలతో ఆయన ‘ఆపరేషన్ సిందూర్’ గురించి ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ... ఉగ్రవాద స్థావరాలు, వారి శిక్షణ శిబిరాలపై దాడులు చేయడం అనేది దేశ రక్షణలో కీలకమైన భాగమని అభిప్రాయపడ్డారు. “దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడం, ఉగ్రవాదుల దాడుల నుంచి తన పౌరులను రక్షించుకోడం అన్నది దేశానికి అత్యంత ముఖ్యమైన కర్తవ్యం” అని ఆయన స్పష్టం చేశారు. కశ్మీర్‌లోని పహల్గామ్ లో అమాయకులైన పర్యాటకులపై జరిగిన ఉగ్రవాదుల దాడిని జగన్ తీవ్రంగా ఖండించారు. ఇది మానవత్వంపై జరిగిన దాడిగా ఆయన అభివర్ణించారు. ఇటువంటి క్రూరమైన ఉగ్ర చర్యలను భారత రక్షణ దళాలు సమర్థవంతంగా తిప్పికొట్టాయని ప్రశంసించారు. “అలాంటి ఉగ్ర చర్యలపై భారత రక్షణ దళాలు గట్టిగా స్పందించాయి. ఆపరేషన్ సిందూర్ అనివార్యమైన చర్య. భారత రక్షణ బలగాలకు యావత్‌దేశం అండగా నిలుస్తుంది” అని జగన్ తెలిపారు. దేశ పౌరుల భద్రత లక్ష్యంగా రక్షణ బలగాలు తీసుకుంటున్న ప్రతి చర్యకు దేశం మొత్తం మద్దతుగా ఉంటుందని ఆయన అన్నారు.

## “యుద్ధం ఆపేయండి” మోడీ కాళ్ల మీద పడిన పాకిస్థాన్ ప్రధాని..

కశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా.. భారత వైమానిక దళం జరిపిన వైమానిక దాడిలో పాకిస్థాన్‌లోని డజన్ల కొద్దీ రహస్య స్థావరాలు ధ్వంసమయ్యాయి. ఆపరేషన్ సిందూర్‌లో అనేక మంది ఉగ్రవాదులు మరణించారు. ఇప్పటి వరకు దాదాపు వంద మంది ఉగ్రవాదులు హతమైనట్లు సమాచారం. ఈ అంశంపై “ఇది మనమంతా గర్వించదగిన సమయం” అని అభివర్ణించారు. సాయుధ బలగాలు కచ్చితమైన లక్ష్యాలపై దాడులు జరిపారంటూ ప్రశంసించారు. పాకిస్థాన్ లోపలకు చొచ్చుకెళ్లి పంజాబ్ ప్రావిన్స్‌లో 4 చోట్ల, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 5 చోట్లు సాయుధ బలగాలు దాడులు జరిపిన తీరును ఆయన వివరించారు.

మమల్ని క్షమించండి.. యుద్ధం ఆపేయండి! వెక్కి వెక్కి ఏడ్చిన టీవీ యాంకర్..

కాగా.. ఆపరేషన్ సిందూర్‌పై సోషల్ మీడియాలో చర్చ మొదలైంది. ప్రస్తుతం సోషల్ మీడియా ప్లాట్ ఫాం ఎక్స్‌లో ఆపరేషన్ సింధూర్ ట్రెండింగ్‌లో ఉంది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్, భారత్‌కి చెందిన చాలా వీడియోలు, ఫొటోలు వైరల్ అవుతున్నాయి. తాజాగా అలాంటి ఓ ఏఐ వీడియో బయటపడింది. ఈ వీడియోలో పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఉన్నారు. పాకిస్థాన్ ప్రధాని మోడీ కాళ్లపై పడుతూ.. యుద్ధాన్ని ఆపేయండని ప్రాధేయపడుతున్నట్లు వీడియోలో కనిపిస్తోంది. ఇప్పటికే జరిగిన దాడిపై షరీఫ్ బోరున విలపిస్తున్నారు. ఈ ఏఐ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.

## సైనిక బలగాలకు కాంగ్రెస్ పూర్తి మద్దతు: మల్లికార్జున ఖర్గే

దిల్లీ: పహల్గాం దాడికి ప్రతీకారంగా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్ర శిబిరాలపై భారత్ సైన్యం చేపట్టిన ‘ఆపరేషన్ సిందూర్’ను కాంగ్రెస్ పార్టీ స్వాగతించింది. ఈ విషయంలో తమ పార్టీ తరఫున సైనికులకు పూర్తి మద్దతు ఇస్తున్నట్లు ఆ పార్టీ ప్రకటించింది. భారత్ చేపట్టిన దాడుల నేపథ్యంలో ఆ పార్టీ వర్కింగ్ కమిటీ బుధవారం అత్యవసరంగా సమావేశం అయ్యింది. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, జైరాం రమేశ్, కేసీ వేణుగోపాల్, సచిన్ పైలట్ తదితరులు ఈ భేటీలో పాల్గొన్నారు. అనంతరం పార్టీ నేతలు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ విలేకరులతో మాట్లాడారు. ఉగ్రవాద స్థావరాలపై ‘ఆపరేషన్ సిందూర్’ పేరుతో సాహసోపేత నిర్ణయం తీసుకున్న భారత సాయుధ దళాలను చూసి తాము గర్విస్తున్నామని మల్లికార్జున ఖర్గే అన్నారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడడానికి అన్ని స్థాయిల్లో ఐక్యంగా ఉండాలన్నారు. దేశ రక్షణ, ఐక్యత, స్వేచ్ఛను కాపాడటానికి తమ పార్టీ తరఫున సైనికులకు పూర్తి మద్దతు ఇస్తున్నామని వెల్లడించారు. సాయుధ దళాలకు కాంగ్రెస్ పార్టీ తరఫున పూర్తి మద్దతు ఉంటుందని రాహుల్ గాంధీ కూడా ప్రకటించారు.

రేపు అఖిలపక్ష సమావేశం

ఉగ్ర స్థావరాలపై దాడి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం గురువారం ఉదయం 11 గంటలకు అఖిలపక్ష సమావేశం నిర్వహించనుంది. పార్లమెంట్ లైబ్రరీ బిల్డింగ్‌లో ఈ సమావేశం జరగనుంది. పహల్గాం దాడి అనంతరం ఏప్రిల్ 24న కూడా కేంద్రం అఖిలపక్ష భేటీ నిర్వహించింది.

## అట్లుంటది మోదీతోని..

## పాక్‌ను ఎలా ఏమార్చారు?



భారత్ వ్యూహాన్ని పాక్ ఏ మాత్రం పసిగట్టలేకపోయింది. ఏం జరుగుతుందో కూడా ఊహించలేకపోయింది. భారత్ వ్యూహం రచిస్తే ఎలా ఉంటుందో మరోసారి నిరూపించారు మోదీ. పాక్ భూభాగంపై దాడులు జరపడానికి భారత్ ఏర్పాట్లు చేసుకుంటున్న వేళ సాధారణంగా పాక్ దృష్టి అంతా మోదీపైనే ఉంటుంది. ఆ సమయంలో మోదీ ఏమేం చేశారు? దాడులకు ముందు రోజుల్లో మోదీ ఇలా.. దాడులకు ముందు మోదీ సాధారణ రీతిలోనే దేశంలో తన పర్యటనలు కొనసాగించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముంబైలో.. మే 1న ప్రధాని మోదీ ప్రపంచ ఆడియో విజువల్, ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ (వేవ్స్) 2025కి హాజరయ్యారు. తిరువనంతపురంలో.. మే 2న ప్రధాని మోదీ రూ. 8,800 కోట్ల విలువైన విజింజం అంతర్జాతీయ డీప్‌వాటర్ బహుళార్థసాధక నౌకాశ్రయాన్ని జాతికి అంకితం చేశారు. మాక్ డ్రిల్స్: రెండు రోజుల ముందు కేంద్ర హోం శాఖ దేశంలోని రాష్ట్రాలకు ఓ సూచన చేసింది. మే 7న దేశవ్యాప్తంగా 244 జిల్లాల్లో మాక్ డ్రిల్స్ నిర్వహించాలని మే 5న ఆదేశించింది. అన్ని ప్రభుత్వ సోషల్ మీడియా హ్యాండిల్స్ దీని గురించి పోస్ట్ చేశాయి. దీంతో ఈ డ్రిల్స్ తర్వాత కొన్ని రోజులకు పాక్‌పై భారత్ దాడి చేస్తుందా? అన్న అనుమానాలు వ్యక్తమయ్యాయి. భారత్-యూకే ఎఫ్‌టీఏ: భారత్, యునైటెడ్ కింగ్‌డమ్ మే 6న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని చేసుకున్నట్లు ప్రకటించాయి. ఈ ప్రకటనలను ఇరు దేశాల ప్రధాన మంత్రులు చేశారు. మీడియా సమ్మిట్: మే 6న జరిగిన ఓ టీవీ న్యూస్ ఛానల్ సదస్సులో మోదీ ప్రసంగించారు. తదుపరి పర్యటనకు సన్నాహాలు: ప్రధాని మోదీ తదుపరి పర్యటనకు విదేశాంగ శాఖ సన్నాహాలు చేస్తూనే ఉంది. జర్నలిస్టులను, విదేశీ ప్రముఖులను లంచ్, విందులకు ఆహ్వానిస్తూనే ఉంది. రాజస్థాన్‌లో విన్యాసాలు: పాకిస్థాన్‌తో అంతర్జాతీయ సరిహద్దు వెంబడి రాజస్థాన్‌లో భారత వైమానిక దళం 2 రోజుల మెగా సైనిక విన్యాసాలను మే 7 నుంచి చేస్తుందని ప్రకటన వచ్చింది. రాఫెల్, సుఖోయ్-30, జాగ్వార్ విమానాలు సహా అన్ని ఫ్రంట్‌లైన్ ఫైటర్ జెట్‌లను ఇందులో వాడుతున్నట్లు భారత సర్కారు తెలిపింది. వ్యూహాత్మకంగా మౌనాన్ని పాటించిన విదేశాంగ శాఖ: పహల్గాం ఉగ్రవాద దాడి తర్వాత విదేశాంగ శాఖ, రక్షణ దళాలు మౌనాన్ని పాటించాయి. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో పాకిస్థాన్ క్లోజ్డ్ డోర్ బ్రీఫింగ్‌కు సైతం విదేశాంగ శాఖ స్పందించలేదు. ప్రతిస్పందన: పహల్గాం దాడి గురించి మోదీ, అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ బహిరంగంగానే మాట్లాడారు. పహల్గాం దాడి అంశాన్ని డిప్యూటీ రాయబారి యోజన పటేల్ ఐక్యరాజ్యసమితిలో లేవనెత్తారు.

# హైదరాబాద్‌లో ఆపరేషన్ అభ్యాస్.. మోగనున్న సైరెన్లు

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్, మే 7: కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో హైదరాబాద్‌లో ‘ఆపరేషన్ అభ్యాస్’ నిర్వహిస్తున్నామని హైదరాబాద్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. ఈ మాక్ డ్రిల్‌లో భాగంగా ప్రజలకు జాగ్రత్తలు, సూచనలు చేస్తామన్నారు. అత్యవసర పరిస్థితులపై అప్రమత్తం చేసేందుకే మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నామని సీవీ ఆనంద్ తెలిపారు. హైదరాబాద్‌లోని 4 ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నామని.. వీటిలో నానల్ నగర్, కంచన్ బాగ్, సికింద్రాబాద్ ఉన్నాయన్నారు. ఈసీఐఎల్ ఎన్ఎఫ్‌సీ ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహించనున్నట్లు సీపీ తెలిపారు. రెండు నిమిషాల పాటు సైరన్ మోగుతుందన్నారు. సైరన్ మోగగానే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని సీపీ తెలిపారు. సైరన్ మోగినప్పుడు ఇంట్లో ఉన్నవారు ఇంట్లోనే ఉండాలని.. బయట ఉన్నవారు సమీప భవనాల్లోకి వెళ్లాలన్నారు. వాహనాలపై ఉన్నవారు సమీప షెల్టర్లలోకి వెళ్లాలని సీవీ ఆనంద్ తెలిపారు. ఆపరేషన్ సింధూర్ అప్రమత్త చర్యల్లో భాగంగా నిన్న కేంద్ర హోం శాఖ విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారని తెలిపారు. ఆపరేషన్ అభ్యాస్ ప్రారంభించాలని చెప్పారని, ప్రజలను అప్రమత్తం చేయడానికి మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండేలా సన్నాహక చర్యలు చేపట్టాలని ఆదేశాలు ఇచ్చారన్నారు. అన్ని డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన అధికారులు భేటీ అయ్యి మాక్ డ్రిల్‌పై చర్చించినట్లు తెలిపారు. జీహెచ్ఎంసీలో నాలుగు ప్రాంతాలలో మాక్ డ్రిల్ జరుగుతుందని తెలిపారు. సీఎం రేవంత్ నేడు భద్రతపై సమీక్ష నిర్వహించారని. మాక్ డ్రిల్ కోసం ఐసీసీసీ నోడల్ సెంటర్‌గా వ్యవహరిస్తుందన్నారు. 4 గంటలకు ఐసీసీసీ నుంచి ఒక అలెర్ట్ వస్తుందని.. అలెర్ట్ వచ్చాక రెండు నిమిషాలు పాటు సైరన్




మోగుతాయన్నారు. పోలీస్ పెట్రోల్ వెహికల్స్, సైరన్ ఇండస్ట్రియల్ సరిమడ్ రెండు నిమిషాలు మోగుతాయని వెల్లడించారు. వాహనాలపై ప్రయాణం చేసి వారు వాహనాలు ఆపి సురక్షిత ప్రాంతాలకు వెళ్ళాలని సూచించారు. ఐసీసీసీ నుంచి 15 నిమిషాల తర్వాత మరోసారి సైరన్ మోగుతోందని... అప్పుడు సైనిక చర్య మొదలు అవుతుందన్నారు. ఈరోజు నుంచి పరిస్థితి సానుకూలంగా మారేదాకా ఉద్యోగుల సెలవులు రద్దు కోసం సీఎం ఆదేశించారని తెలిపారు. ఫేక్ న్యూస్ పట్ల జనాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. సోషల్ మీడియాపై సైబర్ సెక్యూరిటీ నిఘా ఉంటుందన్నారు. ఏదైనా విపత్కర పరిస్థితి తలెత్తితే డాక్టర్లు అందుబాటులో ఉండాలని తెలిపారు. జీహెచ్ఎంసీ ఇతర విభాగాలు కూడా అందుబాటులో ఉండాలని సీఎం ఆదేశించారన్నారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు పరికరాలు అందుబాటులో ఉంచుకుని యాక్షన్ కోసం సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారని సీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు.

### మరికాసేపట్లో మాక్ డ్రిల్..

మరికాసేపట్లో దేశ వ్యాప్తంగా సివిల్ మాక్ డ్రిల్ నిర్వహించనున్నారు. సాయంత్రం 4 గంటల నుంచి 4.30 గంటల వరకు సివిల్ మాక్ డ్రిల్ నిర్వహించనున్నారు. ‘ఆపరేషన్ అభ్యాస్’ పేరుతో ఈ మాక్ డ్రిల్ నిర్వహించనున్నారు ప్రతికూల పరిస్థితులను ఎదుర్కోవడంపై ఈ మాక్ డ్రిల్‌లో కసరత్తు చేస్తారు. పౌరుల రక్షణ, ప్రాణ నష్టం తగ్గించే చర్యలు తీసుకుంటారు. ఇదే అంశంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు భద్రతా దళాలు మాక్ డ్రిల్ నిర్వహించనున్నాయి. హైదరాబాద్‌లోని 4 ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహించనున్నారు. అలాగే విశాఖలో రెండు చోట్ల సివిల్ మాక్ డ్రిల్ నిర్వహిస్తారు. సరిహద్దు ఉద్రిక్తత వేళ ఎలాంటి పరిణామాలనైనా ఎదుర్కొనేలా ప్రజల్ని సన్నద్ధం చేయడానికి కేంద్ర ప్రభుత్వం (మాక్ డ్రిల్)నిర్వహించాలని ఆదేశించింది. ఢిల్లీ, మహారాష్ట్ర,హైదరాబాద్, విశాఖపట్నం సహా పలు జిల్లాలో మాక్ డ్రిల్ నిర్వహించనున్నారు. మూడొందల పైచిలుకు ‘సివిల్ డిఫెన్స్ జిల్లాల్లో సైరన్లు మోగనున్నాయి. అణు ఇంధన కర్మాగారాలు, సైనిక స్థావరాలు, చమురుశుద్ధి కర్మాగారాలు, విద్యుదుత్పత్తికి వాడే జలాశయాలు వంటి వాటిని యుద్ధ సమయంలో ఎలా కాపాడుకోవాలనే దానిపై క్షేత్రస్థాయిలో సన్నద్ధత తీసుకురానున్నారు. ప్రజల్ని ఎలా భాగస్వాముల్ని చేయాలనే దానిపై హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ నేతృత్వంలో నిన్న (మంగళవారం) ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. వివిధ విభాగాల అధికారులకు దీనిలో మార్గనిర్దేశం చేశారు. విద్యార్థులు, ప్రభుత్వ/ ప్రైవేటు సంస్థల ఉద్యోగులు, ఆసుపత్రుల సిబ్బంది, రైల్వే, మెట్రో అధికారులు, పోలీసులు, పారామిలిటరీ బలాలు, రక్షణ బలగాలు దీనిలో పాల్గొనేలా సూచనలు జారీ అయ్యాయి.

# ఆపరేషన్ సిందూర్.. పోలీసులకు సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు

మొదటి పేజి తరువాయి

ఇవాళ(బుధవారం) ఇండియన్ ఆర్మీ పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఈ నేపథ్యంలో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, డీజీపీ జితేందర్, హోం సెక్రటరీ రవి గుప్తా, ఆర్మీ, పోలీస్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఇతర సంబంధిత విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల రక్షణకు సంబంధించి అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం(మే8) సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ర్యాలీ చేపట్టనున్నారు. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఇతర నేతలు పాల్గొననున్నారు. విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు మీడియా, సోషల్ మీడియాలో అసవసర ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అధికారులు 24



గంటలు ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్ ఫ్రీ నెంబర్ ఇవ్వాలని అన్నారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి దేశాల నుంచి అనధికారికంగా నివసిస్తున్న వారిని తక్షణమే అదుపులోకి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపైన కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బ్లడ్ బ్యాంకుల్లో రక్తనిల్వలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. అత్యవసర మెడిసిన్ సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో బెడ్‌ల అందుబాటుపైన ఎప్పటికప్పుడు సమాచారం తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. రెడ్ క్రాస్ సమన్వయం చేసుకోవాలని అన్నారు. ఆహార నిల్వలు తగినంత ఉండేలా చూడాలని తెలిపారు. సైబర్ సెక్యూరిటీ మీద అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఫేక్ న్యూస్ ప్రచారం చేసే వారిపైన ఉక్కు పాదం మోపాలని హెచ్చరించారు. ఫేక్ న్యూస్ వల్ల ప్రజల్లో మరింత ఆందోళన పెరిగే అవకాశం ఉందని అన్నారు. ఫేక్ న్యూస్‌ను అరికట్టడానికి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాజధానిలోని మూడు కమిషనరేట్ల పరిధిలో సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూంకి అనుసంధానం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లా కేంద్రాలతో పాటు సున్నిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండటంతో పాటు భద్రతను పెంచాలని సూచించారు. హైదరాబాద్‌లోని అన్ని విదేశీ రాయబార కార్యాలయాల దగ్గర భద్రతను పెంచాలని ఆదేశించారు. ఐటీ సంస్థల దగ్గర భద్రతను పెంచాలని అన్నారు. హైదరాబాద్ నగరంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అవసరమైతే పీస్ కమిటీలతో మాట్లాడాలని సూచించారు. రౌడీషీటర్‌లపైన, పాత నేరస్తుల పట్ల పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

# ఆపరేషన్ ‘మేఘదూత్ నుంచి సిందూర్ ‘ వరకు!

మొదటి పేజి తరువాయి

కన్నవారి, కట్టుకున్నవారి కళ్లముందే ప్రాణాలు తీసిన తీరు యావత్ ప్రపంచాన్ని కన్నీరు పెట్టించింది. దీనికి ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్ (%ూజూవతీ్ఱశీఅ ూఱఅసశీశీతీ%) చేపట్టిన భారత్.. పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని మొత్తం తొమ్మిది ఉగ్ర స్థావరాలపై దాడులు చేసింది. ఈ దాడుల్లో పదుల సంఖ్యలో ముష్కరులను భారత సైన్యం మట్టుపెట్టింది.

బాలాకోట్.. 2019

పుల్వామాలో 2019 ఫిబ్రవరి 14న సీఆర్‌పీఎఫ్ సిబ్బందిపై దాడికి తెగబడిన ఉగ్రవాదులు.. 40 మంది సైనికులను పొట్టనపెట్టుకున్నారు. జైషే మహమ్మద్ ఈ దాడులు చేసినట్లు ప్రకటించుకుంది. దీనికి ప్రతీకారంగా బాలాకోట్‌లో జైషే ఉగ్ర స్థావరంపై ఫిబ్రవరి 26న భారత వాయుసేన వైమానిక దాడులు చేసింది. 1971 యుద్ధం తర్వాత పాకిస్థాన్ భూభాగంలోకి వెళ్లి దాడులు చేయడం అదే తొలిసారి.

పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలపై భారత్ మెరుపుదాడులు

### సర్జికల్ స్ట్రైక్స్.. 2016

2016 సెప్టెంబర్‌లో జమ్మూకశ్మీర్ ఉరిలోని భారత సైనిక స్థావరంపై మిలిటెంట్లు దాడులకు తెగబడి 19 మందిని చంపేశారు. అనంతరం పది రోజుల తర్వాత వ్యూహాత్మకంగా స్పందించిన భారత సైన్యం.. పీవోకేలో ఉన్న ఉగ్ర స్థావరాలపై సర్జికల్ స్ట్రైక్స్ నిర్వహించింది. అనేక మంది ఉగ్రవాదులను అంతం చేసింది. సీమాంతర ఉగ్రవాదాన్ని అంతం చేయడంలో సరికొత్త పంథాను అనుసరిస్తున్నట్లు ఆ ఘటనతో భారత్ నిరూపించుకుంది.

కార్గిల్‌లో ‘ఆపరేషన్ విజయ్’.. 1999

జమ్మూకశ్మీర్ కార్గిల్ సెక్టార్‌లో పాక్‌సైన్యం అక్రమంగా చొరబడింది. దీంతో భారత్ ఆపరేషన్ విజయ్ ను చేపట్టింది. భారత్ వాయుసేన కూడా సైన్యానికి తోడ్పాటు అందించింది. భీకర యుద్ధంలో పైచేయి సాధించిన భారత్.. జులై నాటికి ఆ భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకుంది. అందుకే జులై 26ను కార్గిల్ విజయ్ దివస్‌గా నిర్వహించుకుంటున్నాం.

ఆపరేషన్ మేఘ్‌దూత్..

లద్దాఖ్‌లోని సియాచిన్ గ్లేసియర్‌లో కీలక ప్రాంతాలను స్వాధీనం చేసుకునేందుకు ‘ఆపరేషన్ మేఘ్‌దూత్’ ను భారత్ చేపట్టింది. సాల్టోరో రిడ్జ్‌పై పైచేయి సాధించిన భారత బలగాలు.. ఆ ప్రాంతంలో శాశ్వత స్థావరాన్ని ఏర్పాటు చేశాయి. అత్యంత ఎత్తైన ప్రదేశంలోని ఆ యుద్ధభూమి భారత్‌కు ఓ వ్యూహాత్మక కేంద్రంగా మారింది. ఇప్పటికీ అక్కడ మన బలగాల గస్తీ ఉంటుంది.

ఆపరేషన్ ట్రైడెంట్.. 1971

తూర్పు పాకిస్థాన్‌లో హింసాత్మక ఘటనలు చోటుచేసుకుంటున్న వేళ.. భారత్‌పై పాకిస్థాన్ దాడులకు తెగబడింది. ఇది కాస్త ఇరుదేశాల మధ్య యుద్ధానికి దారితీసింది. అదే సమయంలో 1971 డిసెంబర్ 4న.. కరాచీ నౌకాశ్రయం లక్ష్యంగా భారత్ నౌకాదళం ‘ఆపరేషన్ ట్రైడెంట్’ చేపట్టింది. రంగంలోకి దిగిన భారత్ క్షిపణి బోట్లు.. ఊహించని రీతిలో పాక్ నౌకాదళ ఆస్తులు, ఇంధన నిల్వలను ధ్వంసం చేశాయి. ఆ యుద్ధంలో భారత్ నౌకాదళం ఆధిపత్యం కనబరచింది. చివరకు బంగ్లాదేశ్ ఏర్పాటుతో ఆ యుద్ధం ముగిసింది.

పాక్..ఆపరేషన్ జిబ్రాల్టర్.. 1965

కశ్మీర్‌ను ఆక్రమించాలనుకునే ఉద్దేశంతో పాకిస్థాన్ సైన్యం 1965లో సైనిక చర్య చేపట్టింది. పాక్ సైనికులు, తిరుగుబాటు దారులు మారువేషంలో కశ్మీర్‌లోకి చొరబడేందుకు చేపట్టిన కోవర్ట్ ఆపరేషన్ ఇది. దానికి ఆపరేషన్ జిబ్రాల్టర్ పేరు పెట్టారు. దీనిని భారత్ సైన్యం దీటుగా తిప్పికొట్టింది. ఇరువైపులా భారీగా ప్రాణనష్టం జరిగింది. భారత్-పాక్ మధ్య రెండో అతిపెద్ద యుద్ధానికి దారితీసింది. ఐరాస నిర్దేశించిన కాల్పుల విరమణ, 1966లో తాష్కెంట్ ఒప్పందంపై సంతకాలు చేయడంతో ఆ ఘర్షణకు ముగింపు పడింది.

భారత్-పాక్ తొలియుద్ధం..

భారత్-పాక్‌లు స్వాతంత్ర్యం పొందిన కొన్ని నెలలకే ఇరుదేశాల మధ్య ఘర్షణ ఏర్పడింది. దీనినే మొదటి కశ్మీర్ యుద్ధంగా పేర్కొంటారు. పాకిస్థాన్ మద్దతున్న ట్రైబల్ మిలీషియా దళాలు కశ్మీర్‌ను ఆక్రమించాయి. అప్పుడు అక్కడి మహారాజు భారత్‌లో చేరడానికి సంసిద్ధత వ్యక్తం చేశారు. దీంతో ఆ ప్రాంతాన్ని రక్షించేందుకు భారత్ బలగాలను అక్కడికి పంపించడంతో ఇరుదేశాల మధ్య యుద్ధం మొదలైంది. 1948 వరకు ఇది కొనసాగింది. ఐరాస జోక్యంతో ఇరుదేశాలు కాల్పులు విరమించాయి. జమ్మూకశ్మీర్‌లో మూడింట రెండొంతుల భూభాగం భారత్ స్వాధీనం చేసుకోగా.. మిగతా భాగం పాక్ నియంత్రణలో ఉండిపోయింది. దాన్నే పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ గా పేర్కొంటున్నాం.

# బట్టబయలైన పాక్ ఉగ్ర నెట్‌వర్క్

మొదటి పేజి తరువాయి

ఢిల్లీ: భారత్ లక్ష్యంగా కార్యకలాపాలు సాగిస్తున్న పాకిస్థాన్ ఉగ్రవాద మౌలిక సదుపాయాలను నిర్మూలించేందుకు చేపట్టిన ‘ఆపరేషన్ సిందూర్’ ద్వారా పాక్ ప్రేరేపిత ఉగ్రసంస్థల గుట్టురట్టయింది. పాకిస్థాన్ సైన్యం, దాని నిఘా సంస్థ ఇంటర్-సర్వీసెస్ ఇంటెలిజెన్స్ (ఐఎస్ఐ) ప్రత్యక్ష మద్దతుతో నడుస్తున్న అనేక ఉగ్రవాద శిక్షణా కేంద్రాలు, స్థావరాల వివరాలు వెలుగులోకి వచ్చాయి. ఈ కథనం పాకిస్థాన్ భూభాగం, పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓజేకే)లో విస్తరించిన ఈ ఉగ్రవాద నెట్‌వర్క్ స్వరూపాన్ని వివరిస్తుంది. పాకిస్థాన్ సైన్యం, ఐఎస్ఐలు లష్కరే తోయిబా (ఎల్‌ఈటీ), జైషే మహ్మద్ (జేఈఎం), హిజ్బుల్ ముజాహిదీన్ (హెచ్‌ఎం) వంటి పలు భారత వ్యతిరేక ఉగ్రవాద సంస్థలకు రహస్యంగా మద్దతు ఇస్తున్నాయని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఈ సంస్థలకు ఆర్థిక, రవాణా, సైద్ధాంతిక, సైనిక సహకారాన్ని పాక్ సైన్యం క్రమపద్ధతిలో అందిస్తోంది, ఇందులో భాగంగా ప్రత్యక్ష పోరాట శిక్షణ కూడా ఇస్తున్నట్లు సమాచారం. ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ (ఎఫ్ఏటీఎఫ్) ఆంక్షల నేపథ్యంలో, పాకిస్థాన్ సైన్యం జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాద స్వరూపాన్ని మార్చే ప్రయత్నం చేసింది. ఎల్‌ఈటీ, జేఈఎం వంటి నిషేధిత ఉగ్రవాద సంస్థలకు ‘ది రెసిస్టెన్స్ ఫ్రంట్’ (టీఆర్ఎఫ్), ‘పీపుల్స్ యాంటీ-ఫాసిస్ట్ ఫ్రంట్’ (పీఏఎఫ్ఎఫ్), ‘కశ్మీర్ టైగర్’ వంటి కొత్త పేర్లను పెట్టింది. ప్రపంచ ఉగ్రవాద నిఘా సంస్థల ఆగ్రహాన్ని తప్పించుకోవడానికి, ఉగ్రవాదాన్ని స్థానికంగా జరుగుతున్న ప్రతిఘటనగా చిత్రీకరించడానికి ఈ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. పాకిస్థానీ సైనిక అధికారులు తరచూ ఈ ఉగ్రవాద సంస్థల శిక్షణా శిబిరాలను సందర్శిస్తూ, శిక్షణా కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. ఎల్‌ఈటీ, జేఈఎం వంటి ఉగ్రవాద బృందాలకు పాకిస్థాన్, పీఓజేకేలలో తమ కార్యకలాపాలను నిర్వహించడానికి ప్రభుత్వ సౌకర్యాలలో రహస్యంగా మౌలిక సదుపాయాలు కల్పించారు. అనేక శిక్షణా శిబిరాలు (మర్కజ్‌లు), నిర్లిప్త దళాలు ( డిటాచ్ మెంట్స్), లాంచ్ ప్యాడ్స్... ప్రస్తుతం సైనిక సౌకర్యాలు, కంటోన్మెంట్‌లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సమీపంలో నడుస్తున్నాయి. ఉదాహరణకు, సర్జల్ -



తెహ్రా కలాన్ (జేఈఎం), మెహమూనా జోయా - సియాల్‌కోట్ (హెచ్‌ఎం) వంటి డిటాచ్ మెంట్స్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ప్రాంగణంలో పనిచేస్తూ, ఉగ్రవాద కార్యకలాపాలకు అవసరమైన ముసుగును అందిస్తున్నాయి. ఉగ్రవాద బృందాలకు సాంకేతిక నిఘాను తప్పించుకోవడానికి లాంగ్ రేంజ్ /అల్ట్రా సెట్‌లు, డిజిటల్ మొబైల్ రేడియో వంటి సైనిక శ్రేణి కమ్యూనికేషన్ పరికరాలను అందించారు. పాకిస్థాన్ సైన్యం, సరిహద్దు వెంబడి, నియంత్రణ రేఖ (ఎల్ఓసీ) వెంబడి పాక్-టీఎస్పీ సిగ్నల్‌ను బలోపేతం చేస్తూ, చొరబడిన ఉగ్రవాదులకు సహాయం చేస్తోంది. సర్జల్ - తెహ్రా కలాన్‌లోని నిర్లిప్త దళం, చొరబడిన ఉగ్రవాదులతో ప్రణాళిక, సమన్వయం కోసం హై-ఫ్రీక్వెన్సీ కమ్యూనికేషన్ సెటప్‌ను కలిగి ఉంది. డిటాచ్ మెంట్స్, లాంచ్ ప్యాడ్స్ ఆయుధ శిక్షణ కార్యకలాపాలు, మతపరమైన బోధనలకు విస్తృతంగా ఉపయోగించబడుతుండగా, నిధులు సమకూర్చడం, ప్రచారం, విస్తరణ వంటి ఇతర సహాయక కార్యకలాపాలు మురిడ్కేలోని మర్కజ్ తైబా (ఎల్‌ఈటీ), బహవల్పూర్‌లోని మర్కజ్ సుభాన్ అల్లా (జేఈఎం) వంటి దేశంలోని సురక్షిత ప్రాంతాల్లో ఉన్న పెద్ద సౌకర్యాలలో పాకిస్థానీ యంత్రాంగం మద్దతుతో జరుగుతున్నాయి. ఈ మర్కజ్‌లు ఉగ్రవాద సంస్థల ప్రధాన కమాండర్లకు నివాసాలుగా మాత్రమే కాకుండా, తీవ్రవాద బోధనలకు, నిఘా, ఆయుధాల వినియోగం వంటి వివిధ శిక్షణా కోర్సులకు కేంద్రాలుగా కూడా పనిచేస్తున్నాయి. అదేవిధంగా, మర్కజ్ అబ్బాస్ కోట్లీ (జేఈఎం), మర్కజ్ అహ్లే హదీస్, బర్నాలా (ఎల్‌ఈటీ) వంటి శిబిరాలు మతపరమైన బోధనలకు, కొత్తవారిని చేర్చుకోవడానికి, చొరబాట్లతో సహా ఉగ్రవాద కార్యకలాపాలను ప్లాన్ చేయడానికి స్థావరాలుగా విస్తృతంగా ఉపయోగించబడుతున్నాయి. ఉగ్రవాద సంస్థలకు రవాణా, ఆర్థిక సహాయం మరియు కార్యాచరణ స్థావరాలను అందించడంతో పాటు, పాకిస్థాన్ సైన్యం ఉగ్రవాదుల శిక్షణను వ్యూహాత్మకంగా సులభతరం చేస్తోంది.

# పాఠశాల టాపర్ ను అభినందించిన జిల్లా కలెక్టర్



వేంపల్లె (కదిలించే వార్త) మే 07 : పదవతరగతి పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాల టాపర్ గా నిలిచిన విద్యార్థి రుద్ర. గంగా జస్వంత్ రెడ్డిని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, డిఇఓ షంషీద్దీన్ లు అభినందించారు. బుధవారం కడపలో జరిగిన విద్యా రత్న కార్యక్రమంలో మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో టాపర్ గా నిలిచిన గంగ జస్వంత్ రెడ్డిని జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ప్రశంస పత్రాన్ని అందజేశారు. మండలంలోని రామిరెడ్డిపల్లిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించిన గంగ జస్వంత్ రెడ్డి పదోతరగతి పరీక్షల్లో 592 మార్కులు సాధించినట్లు ఎంఇఓ టి. బేబి, స్టాలిన్ ఐజాక్ లు పేర్కొన్నారు. అత్యధిక మార్కులు సాధించడం వలన టాప్ టెన్ విద్యా రత్నాల్లో గంగ జస్వంత్ రెడ్డి 5వ స్థానం సంపాదించినట్లు వారు చెప్పారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలన్న, పెద్దల పట్ల విధేయతలు చూపాలన్నా ముందుగా తల్లిదండ్రుల పాత్ర, ఉపాధ్యాయుల పాత్ర ఎక్కువగా ఉంటుందని చెప్పారు. జస్వంత్ రెడ్డి టాపర్ గా నిలిచి మండలానికి మంచి పేరు తెచ్చినట్లు చెప్పారు. రామిరెడ్డిపల్లి పాఠశాల హెచ్ఎం నాగాంజనేయులను, ఉపాధ్యాయులను, విద్యార్థిని ఎంఇఓలు అభినందించారు.

# దళిత రత్న అవార్డు అందుకున్న టిపిసిసి ఎస్సి సెల్ రాష్ట్ర కన్వీనర్ అర్షం అశోక్



ఆత్మకూర్ (కదిలించే వార్త) మే 07 : విశ్వరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం దళిత రత్న అవార్డుల ఎంపిక కు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం కందిబండ(నీరుకుళ్ళ) గ్రామానికి చెందిన టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ అర్షం అశోక్ ను ఎంపిక చేసి హైదరాబాదు నగరంలోని మసాబ్ ట్యాంక్ ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయం లో బుధవారం ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలలో భాగంగా దళితుల్లో అట్టడుగు వర్గాలకు అందించిన సేవలను గుర్తించి ఈ అవార్డు ప్రటించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ఈ అవార్డు తన యొక్క భాద్యతను మరింత పెంచిందన్నారు. ఈ అవార్డు ద్వారా ఇంకా మరెన్నో సామాజిక సేవలు చేయాలని నాకు ఉత్సాహం నింపిన ప్రీతం గారికి అవార్డుకు సహకరించిన సీఎం రాష్ట్ర మంత్రుల బృందనికి రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ లకు వరంగల్ హనుమకొండ డిసిసి అధ్యక్షులకు కూడా చైర్మన్ కు స్థానిక ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. ఇకపై దళితుల్లో అత్యంత వెనుకబడ్డ కులాల హక్కులకోసం నిరంతరం కృషిచేస్తానని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ వైస్ చైర్మన్ ఏ రమేష్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు పత్తి కుమార్, మాజీ యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ అసెంబ్లీ ప్రెసిడెంట్ కొడపాక గణేష్, ముప్పడి శ్రావణ్ కుమార్, అర్షం అక్షయ్ కుమ్మరి సాయి, తదితరులు పాల్గొన్నారు

# పహల్గామ్ ఉగ్రదాడికి పాకిస్థాన్‌పై భారత్ ప్రతీకారం తీర్చుకుంది....



పులివెందుల (కదిలించే వార్త) మే 07 :పులివెందుల వైఎస్ఆర్సిపి యువజన నాయకులు మాట్లాడుతూపాక్, పీఓకేలోని ఉగ్రవాద స్థావరాలపై మంగళవారం అర్ధరాత్రి మెరుపుదాడి చేసింది. దాయాదిపై భారత సైన్యం 'ఆపరేషన్ సిందూర్' పేరుతో చేపట్టిన ఈ సైనిక చర్యలో ఎయిర్ ఫోర్స్, నేవీ బలగాలు పాల్గొన్నాయి. ఈ దాడి అనంతరం ఇరు దేశాల మధ్య పరిస్థితి మరింత దిగజారింది. దీంతో సైన్యం సరిహద్దుల్లో అప్రమత్తమైంది.... జమ్మూ కశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాలో ఏప్రిల్ 22న పహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్రదాడితో యావత్తు దేశం రగిలిపోయింది. పాకిస్థాన్‌పై ప్రతీకారం తీర్చుకోవాలని ప్రతి భారతీయుడు కోరుకున్నాడు. అందుకు అనుగుణంగా అన్ని అంశాలను కూలంకుషంగా చర్చించి.. రెండు వారాల అనంతరం ఉగ్రవాద స్థావరాలపై మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత భారత సైన్యం మెరుపుదాడి చేసింది. 23 నిమిషాల్లో ఆపరేషన్ ముగించి.. వెనక్కి వచ్చింది. ఈ కార్యక్రమం లో వైస్సార్సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షులు పోరెడ్డి జస్వంత్ రెడ్డి. వైస్సార్సీపీ బీసీ సెల్ అధ్యక్షులు చెనూరు కార్తీక్. వైస్సార్సీపీ ఆర్టిఐ అధ్యక్షులు మారుతీ రెడ్డి. కౌన్సిలర్ పద్మనాభ రెడ్డి వైయస్సార్సీపీ నాయకులు సాయి భరత్ రెడ్డి, రంగా తదితరులు పాల్గొన్నారు

# ఆపరేషన్ సింధూర్ పై స్పందించిన టిడిపి ఎస్సీ సెల్ తొండూరు మండల అధ్యక్షులు మిద్దె మురళి



పులివెందుల (కదిలించే వార్త) మే 07 : తొండూరు మండలం మదూరు గ్రామం తన స్వగృహమునందున మిద్దె మురళి మాట్లాడుతూ భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ను స్వాగతిస్తున్నాను పహల్గామ్ లో సామాన్య ప్రజల పైన ఉగ్రవాదులు చేసిన దాడికి. పుల్వామా దాడికి ప్రతి కార్య చర్యగా పాకిస్తాన్ ఉగ్రవాద శిబిరాల పైన భారత సైన్యం చేసిన దాడిని అభినందిస్తున్నాను ఇలాంటి సమయంలో పార్టీలకు అతీతంగా మన ఐక్యతను చాటాల్సిన అవసరం ఉంది భారత సైన్యానికి మనమంతా అండగా నిలబడాలి అని అన్నారు

# ఆర్డీవోను మర్యాదపూర్వకంగా కలిసిన హజ్ కమిటీ డైరెక్టర్



పులివెందుల (కదిలించే వార్త) మే 07 : ఇంచార్జ్ ఆర్డీవో గా పనిచేస్తున్న చిన్నయ్య పులివెందుల ఆర్డిఓ గా బుధవారం పూర్తి బాధ్యతలు చేపట్టడంతో రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ షేక్ మహబూబ్ బాషా, టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ ఖాసిం వలి, తెలుగుదేశం నాయకుడు గంగాధర్ రెడ్డి లు ఆయన కార్యాలయం లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసిదుశ్యాల్వాతో, పూలమాలతో సత్కరించి అభినందనలుతెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సమస్యలు, ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిం పజేయాలని ఆయన కోరారు.

# హియరింగ్ కేర్ పై అవగాహన కార్యక్రమం..



కడప (కదిలించే వార్త) మే 07 : నిహార్ హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హియర్జాప్ హియరింగ్ సొల్యూషన్స్ సహకారంతో నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్‌లో హియరింగ్ హెల్త్ పై అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ విషయాన్ని డాక్టర్ సయ్యద్ మహమ్మద్ మెడికల్ హెల్త్ డాక్టర్, నిహార్ హెల్త్ ఫౌండేషన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం వినికిడి సమస్యలను ముందస్తుగా గుర్తించడం, సమర్థవంతంగా నిర్వహించడంపై దృష్టి సారించిందని తెలిపారు. 60 మందికి పైగా విద్యార్థులు వినికిడి స్క్రీనింగ్‌కు లోనయ్యారు. వినికిడి సంరక్షణ,రెగ్యులర్ చెక్‌అప్ల ప్రాముఖ్యతపై ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించబడింది. ఆధునిక వినికిడి పరిష్కారాలపైప్రత్యేక అవగాహన కల్పించబడింది. ఆరోగ్యకరమైన వినికిడి, మెరుగైన జీవితం అనే సందేశాన్ని విద్యార్థులందరితో పంచుకున్నారు..

# వై.యస్. షర్మిలారెడ్డి నాయకత్వం పై కూటమి ప్రభుత్వం గుబులు

## ఎమ్మెల్యే ఆరోపణలు ఖండించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటాన్ మహమ్మద్ అలీ ఖాన్



కడప (కదిలించే వార్త) మే 07 : రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పై ప్రశ్నల వర్షం కురిపిస్తూ ఆ ప్రభుత్వ వైఫల్యాన్ని నిలదీస్తున్న ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వై.యస్ .షర్మిలారెడ్డి నాయకత్వం, ఆమె పనితీరును చూసి కూటమి ప్రభుత్వం లో గుబులు పుట్టుకుందని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ స్పష్టం చేశారు. ఇటీవల జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి కాంగ్రెస్ పార్టీ, పిసిసి అధ్యక్షురాలు వై.యస్. షర్మిల రెడ్డి పై చేసిన ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ ఖండిస్తుందని తెలిపారు. కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధ వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి కుటుంబానికి రాజకీయ జీవితం ప్రసాదించి న పార్టీగా కాంగ్రెస్ పార్టీకి కడప జిల్లాలో పేరుందని స్పష్టం చేశారు. దివంగత ముఖ్యమంత్రి వై.యస్. రాజశేఖర్ రెడ్డి ఎమ్మెల్యే కుటుంబానికి రాజకీయ జీవితం ప్రసాదించారని గుర్తు చేశారు. అలాంటి పార్టీ తుడిచిపెట్టుకుపోవాలని ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పిసిసి అధ్యక్షురాలు వై.యస్. షర్మిలారెడ్డిని ఆరోపిస్తూ ఆమెను గాంధారిగా, ఎమ్మెల్యే మాట్లాడటం సరికాదన్నారు. అయితే ఆమె రాజకీయంగా కలకత్తా కాళీ మాత లాగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాన్ని నిలదీసి ప్రజల పక్షం వహిస్తున్నారన్న వాస్తవాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తో పాటుగా భారత దేశాన్ని ఎంతో అభివృద్ధి అభివృద్ధి చేశారన్నారు. జమ్మలమడుగులో పరిశ్రమల ఏర్పాటుతో పాటు రాష్ట్రంలో తాగునీరు, సాగునీరు ఇతర ప్రాజెక్టుల రూపకల్పన, రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు చేశాయన్న వాస్తవం ఎమ్మెల్యే మరిచిపోయారా అని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్లో ప్రజల సమస్యలపై పోరాటం చేస్తున్న వై.ఎస్. షర్మిల రెడ్డి నాయకత్వాన్ని చూసి కూటమి ప్రభుత్వం బెంబేలెత్తుతోందని పునరుద్ఘాటించారు. విశాఖ ఉక్కు, వరద బాధితుల తరపున పోరాటం చేయడం, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ప్రభుత్వ వైఫల్యం, ఇతర సమస్యలపై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా వై.యస్. షర్మిల రెడ్డిపోరాటం చేస్తున్నారన్నారు. పర్యవసానంగా కాంగ్రెస్ పార్టీ ఆమె నాయకత్వంపై కూటమి ప్రభుత్వం భయపడుతోందన్న వాస్తవం ఎమ్మెల్యే వ్యాఖ్యల ద్వారా అర్థమవు తోందన్నారు. ప్రజల్లో వైయస్ కుటుంబానికి ఉన్న ఆదరణ అభిమానం ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి జీర్ణించుకోలేక పోతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం కానీ, ఆ పార్టీ ప్రజాప్రతినిధులు కానీ కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు నిర్ణయించలే రన్నారు. కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు నిర్ణయిస్తారని హితవు పలికారు. భారతీయ జనతా పార్టీ లాంటి మత విద్వేష పార్టీలో చేరి ఆ పార్టీ లో ఉన్న కల్మషాన్ని, విద్వేషం గురించి ప్రజలకు బాగా తెలుసునని వివరించారు.కాంగ్రెస్ పార్టీ పై పెరుగుతున్న ప్రజల ఆదరణను ఎవరు ఆపలేరన్నారు. కేంద్రంలో ఇండియా కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే తొలి ఫైలు రాష్ట్రానికి ప్రత్యేక హోదా పై కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ సంతకం చేస్తారన్న హామీ కచ్చితంగా అమలు చేసి తీరుతామన్నారు. కూటమి ప్రభుత్వం, వైయస్సార్ పార్టీలు కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అమృత సంజీవని లాంటి ప్రత్యేక హోదాను తీసుకురాలేక విఫలమయ్యారని విమర్శించారు. ముందుగా రాష్ట్రాన్ని దివాలా పరిస్థితి నుండి బయటికి తీసుకువచ్చే వ్యవహారంపై దృష్టి సాధించాలని కోరారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన పార్టీగా కాంగ్రెస్ పార్టీకి చరిత్ర ఉందని వివరించారు. నిన్న మొన్న పుట్టిన పుట్టగొడుగులు లాంటి పార్టీలు కాంగ్రెస్ పార్టీని ఏమీ చేయలేరవ హితవు పలికారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు చిన్న కులయప్ప, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ జిల్లా అధ్యక్షుడు మయాన రహమతుల్లా ఖాన్, మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. కమల్ బాషా, పార్టీ నేత లు హమీద్, గౌరీ దేవి తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన ఫలితాలు సాధించడం హర్షనీయం

## సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి బాలవీరాంజనీయ స్వామి




పులివెందుల (కదిలించే వార్త) మే 07 : పదోతరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో పులివెందులకు చెందిన ఎస్సీ బాలికల వసతి గృహం విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన హాస్టల్ వార్డెన్ నాగేశ్వరమ్మ కృషి అభినందనీయమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి బాలా వీరాంజనేయ స్వామి,కమీషనర్ లావణ్య లు పేర్కొన్నారు. బుధవారం అమరావతిలోని తుమ్మలపల్లె కళా క్షేత్రంలో పదోతరగతిలో జిల్లాలోనే మంచి మార్కులు సాధించిన ఎస్సీ సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహం విద్యార్థినైనా ఎ. శ్రీబిందు లతను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి బాలా వీరాంజనేయ స్వామి, కమీషనర్ లావణ్య లు ఘనంగా సత్కరించి ప్రశంస పత్రాన్ని, షీల్డ్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు అనేక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తున్నట్లు చెప్పారు. పదవ తరగతిలో అందరూ గర్వించ దగ్గటట్లు ఫలితాలు పులివెందుల ఎస్సీ హాస్టల్ విద్యార్థులు సాధించడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి ప్రణాళిక బద్ధంగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత పుస్తకాలతో పాటు అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతమ్మ, ఎఎస్ డబ్యూ రామాంజనేయులు, హాస్టల్ వార్డెన్ నాగేశ్వరమ్మలను మంత్రి, కమీషనర్ అభినందించారు.

# తిప్పన్న వీర గరుడు చేసిన సేవలు చిరస్మరణీయమైనవి

## ఏపీ రాష్ట్ర పూర్వ చీఫ్ సెక్రటరీ చెల్లప్ప



కడప (కదిలించే వార్త) మే 07 :పేద, అణగారిన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వ ఉపాధ్యాయుడు తిప్పన వీర గరుడు చేసిన సేవలు చిరస్మరణీయమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వ చీఫ్ సెక్రటరీ చెల్లప్ప, మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డిలు కొనియాడారు. కడప నగరంలో ఏర్పాటు చేసిన తిప్పన వీరగురుడు విగ్రహాన్ని బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వారు మాట్లాడుతూ ఒక ఉపాధ్యాయుడిగా తిప్పన వీర గురుడు సేవలు ప్రశంసనీయమన్నారు. 45 సంవత్సరాల కిందట మరణించిన ఆయన కడపలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ ఎంతోమంది విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేశారన్నారు. అంతేకాకుండా పేద వర్గాలు, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తూ జనచైతన్య సమగ్రాభివృద్ధి సంఘాన్ని స్థాపించి ప్రతి ఒక్కరి ప్రశంసలు పొందారన్నారు. పేదలు, అణగారిన వర్గాలుగా ఉన్న అగ్రకులస్తులను బీసీ వర్గాల జాబితాలో చేర్చేందుకు ఆయన చేసిన కృషి ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఇంటర్మీడియేట్‌లో అధిక మార్కులు స్యాధించిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ క్యాష్ అవార్డులు,మెడల్స్ అందించడం మరింత హర్షణీయమన్నారు. విద్యాభివృద్ధికి వీరగురుడు ఫౌండేషన్, జనచైతన్య సమగ్రాభివృద్ధి అందిస్తున్న తోడ్పాటు ప్రశంసనీయమన్నారు. ఇదే సందర్భంలో వీర గురుడు ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లాల్సిన అవశ్యకత మనందరిపై ఉందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో తిప్పన వీర గురుడు కుటుంబ సభ్యులు, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

# ఆరాధన, గురుపూజ మహోత్సవాలు



కడప (కదిలించే వార్త) మే 07 : పోతులూరివీరబ్రహ్మేంద్రస్వాముల వారు జీవసమాధి గావించిన పవిత్ర సుదినం సందర్భంగా నగర మునిసిపల్ గ్రౌండ్ శ్రీ అయ్యప్పస్వామి ఆలయం ప్రక్కనే వెలసిన శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వాముల వారి ఆలయంలో స్వామివారి ఆరాధన గురుపూజ మహోత్సవాలు కనుల పండువగా జరిగాయని ఆ ఆలయ అధ్యక్షుడు మర్రిపల్లె ధనుంజయ ఆచారి తెలిపారు. ఆ మేరకు ఈనెల 8, తేదీ స్వామి వారికి ప్రత్యేక పూజలు, గురుపూజా మహోత్సవం వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ,రాత్రి 7 గంటలకు దీపోత్సవం,ఆరాధనోత్సవమనకు ప్రజలందరూ పాల్గొని తీర్థప్రసాదాలు అందుకొన్నారు. 8వ తేదీ గురువారం ఉదయం 9 గంటలకు విశ్వకర్మ గాయత్రి శాంతిపూజ, 10 గంటలకు మన్యుసాశుపత సుదర్శన చక్రహోమం,ఘనంగా జరుగనున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో లావణ్య సాయి తరుణ్ వీర, తేజ విశ్వ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రను అభివృద్ధి చేస్తున్న రాయలసీమ ద్రోహులు

## అమరావతి రాజధాని కాదు ప్రత్యేక రాయలసీమ కావాలి

### డా. కుంచం జోష్యం



కడప (కదిలించే వార్త) మే 07 : రాయలసీమలో పుట్టి పెరిగిన రాజకీయ నాయకులు ఉన్నత పదవులలో వుంటూ కూడా కోస్తా ఆంధ్రను అభివృద్ధి పరుస్తూ రాయలసీమను మరచి ద్రోహం చేస్తున్నారని రాయలసీమ రాష్ట్ర సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి మండిపడ్డాడు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ 2029 నాటికి రాయలసీమ రాష్ట్రం ఏర్పాటు జరుగుతుందని జోష్యం చెప్పారు. అలా కాని పక్షంలో ప్రాణ త్యాగానికైనా సిద్ధమే అని అన్నారు. రాయలసీమ రాష్ట్ర సాధన కోసం నేను ప్రజల ముసుగు తీసి వీరులై పోరాటానికి రావాలని పిలుపునిచ్చారు. ప్రత్యేక రాష్ట్రం వచ్చిందంటే అభివృద్ధి బాట"గా మారుతుందని తెలియజేస్తున్నాను. పార్లమెంట్ క్యాబినెట్ సమావేశము (లోకసభ మరియు రాజ్యసభ) సమాశాలు ఎప్పుడు జరిపినా అఖిలపక్ష సమావేశము ఎప్పుడు జరిపినా కూడా అజెండాలో పెట్టి చర్చించి ఆమోదించి తీర్మానము చేసి రాయలసీమ ప్రాంతాన్ని ప్రత్యేక రాయలసీమ రాష్ట్రము లేదా కేంద్రపాలిత ప్రాంతంగా తీర్మానము చేసి 20 వసంవత్సరము లోపల ఏర్పాటు చేయుట గురించి విజ్ఞప్తి. పార్లమెంటు (లోకసభ, రాజ్యసభ) సమావేశాలు ఎప్పుడు జరిపినా అఖిలపక్ష సమావేశాలు ఎప్పుడు జరిపినా కూడా బిల్లు ప్రవేశపెట్టి రాయలసీమను కేంద్ర పాలిత ప్రాంతంగా, 2029 సంవత్సరముముగిసేలోపల ఏర్పాటు చేయడమా లేక 1951 సం అప్పటి మద్రాసు రాష్ట్రంలో వున్నటువంటి, కడప, కర్నూలు,చిత్తూరు, అనంతపురం, నెల్లూరు, ప్రకాశం, వేలూరు, కృష్ణగిరి, బళ్ళారి, రాయచూరు, చిత్రదుర్గ, కోలార్తో కలిపి 12 జిల్లాలతో ప్రత్యేక రాయలసీమ ప్రాంతంగా ఆమోదించి తీర్మానము చేయుట. అమరావతి రాజధాని కాదు మాకు ప్రత్యేక రాయలసీమ కావాలంటూ రాయలసీమ వాసులు ప్రతి ఒక్కరు కోరుకోవాలన్నారు. అప్పుడే మన రాయలసీమ బాగుపడుతుందని నా ఆశ కోరిక అన్నారు.

# ఆయుధాలు ఇచ్చి పాకిస్తాన్ కు పంపండి క్షణాల్లో ఉగ్రవాదాన్ని ప్రాణాలిచ్చైనా నాశనం చేస్తాం.....

## సయ్యద్ గౌస్ పీర్.




కడప (కదిలించే వార్త) మే 07 : కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా జనరల్ సెక్రెటరీ సయ్యద్ గౌస్ పీర్ ఈ రోజు ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ పాకిస్తాన్ పిఒకే ఉగ్రవాద ట్రైనింగ్ స్థావరాలపై భారత్ వైమానిక దళాలు చేసిన దాడిని ప్రశంసించారు. ఉగ్రవాదాన్ని తుడా ముట్టించేంత వరకు భారత్ వెనుకడుగు వేయరాదని కోరుకున్నారు. పెహల్గం లో అమాయకుల ప్రాణాలను బలిగొన్న ఉగ్రవాదులను తగిన సమాధానం చెప్పినందుకు భారత్ ఆర్మీ కి ధన్యవాదాలు తెలిపారు అంతటితో ఆగకుండా భారతీయులైన మాకు ఆయుధాలు ఇచ్చి పాకిస్తాన్ కు పంపండి ప్రాణాలు అర్పించి అయినా ఉగ్రవాదులను నాశనం చేస్తామని ఆవేశంగా తెలిపారు. 'ఆపరేషన్ సింధూర్' కు తాను మద్దతు తెలుపుతున్నాను అన్నారు. శాంతికాముకులు అయిన భారతీయులు చేతగాని వాళ్లు అని అనుకున్నారో మీ గొయ్యి మీరే తీసుకున్నట్లు అంటూ పాకిస్తాన్ కు కూడా వార్నింగ్ ఇచ్చారు.

# పాకిస్తాన్ ఉగ్రవాదులు.. తస్మాత్ జాగ్రత్త..

## కాంగ్రెస్ యువనేత మధు రెడ్డి



కడప(కదిలించే వార్త) మే 07 : ఎల్లప్పుడు శాంతిని కోరుకునే మన దేశంలో అమాయకపు ప్రాణాలను బలిగొన్న పాక్ ఉగ్రవాద ఇస్తావారాలపై భారత్ సైన్యం ఆపరేషన్ సింధూర్ పేరుతో ప్రతి దాడులు చేయడం ధీటుగా సమాధానం చెప్పిన భారత సైన్యానికి జై హిందు జై భారత్ తో నినాదాలతో కాంగ్రెస్ యువనేత మధు రెడ్డి తెలిపారు. పర్యాటక ప్రదేశం పహల్గంలో ఉగ్రదాడి తర్వాత భారత సైన్యం చాకచక్యంగా వ్యవహరించి ఉగ్రస్థావరాలపై దాడులు చేసి ఉగ్రవాదులను హతమార్చడం హర్షణీయమన్నారు. ఇప్పటికైనా గుణపాఠం నేర్చుకోకుండా పాకిస్తాన్ కవ్వింపు చర్యలకు పాల్పడితే భారతదేశంలో ఉన్న ప్రతి పౌరుడు కూడా వారికి తగిన గుణపాఠం నేర్పించడానికి సంసిద్ధతతో ఉన్నారన్నారు. ఈ విషయాన్ని పాకిస్తాన్ ప్రభుత్వం గ్రహించాలని, ఎప్పటికీ శాంతియుతంగా ఉండాలని భారత దేశం కోరుకుందన్నారు. అవసరమైతే దేశంలోని ప్రతి పౌరుడు పాకిస్తాన్ పై యుద్ధానికి సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు.

# డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు ఓల్డ్ పెన్షన్ స్కీం అమలు కొరకు పోస్ట్ కార్డు ఉద్యమం

## ఉపాధ్యాయుల ఫోరం కడప జిల్లా అధ్యక్షులు గుజ్జల తిరుపాల్



కడప (కదిలించే వార్త) మే 07 : కడప నగరంలోని ఎస్టియు జిల్లా కార్యాలయంనందు బుధవారం డిఎస్సి-2003 ఉపాధ్యాయుల సమావేశం 2003 డిఎస్సీ ఉపాధ్యాయుల ఫోరం కడప జిల్లా అధ్యక్షులు గుజ్జల తిరుపాల్ అధ్యక్షతన నిర్వహించారు. గుజ్జల తిరుపాల్ ఈ సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వ మెమో 57 ప్రకారం 2003 ఉద్యోగ ఉపాధ్యాయులకు ధర్మబద్ధంగా అమలు చేయాల్సిన ఓల్డ్ పెన్షన్ స్కీంను అమలు చేయడానికి అన్ని సంఘాలు తమ మద్దతును సంపూర్ణంగా అందజేయాల్సిందిగా కోరారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రధాన కార్యదర్శి కావేటి ఉదయభాస్కర్ గత మాసంలో రాష్ట్ర కమిటీ తీసుకున్న నిర్ణయాలను సభ్యులకు సవివరంగా తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డీఎస్సీ 2003 ఉపాధ్యాయులందరూ పోస్టు కార్డు ద్వారా తమ నిరసనను తెలియజేస్తూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మెమో 57ను అనుసరించి 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు ఓల్డ్ పెన్షన్ స్కీమ్ అమలు చేయాలని అభ్యర్థిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, పాఠశాల విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి పోస్ట్ కార్డు ద్వారా కోరారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేసి, ప్రజా ప్రతినిధులకు వినతి పత్రాలు సమర్పిస్తూ రాబోయే కాలంలో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని నిర్ణయించడం జరిగింది.ఈ సమావేశానికి జిల్లాలోని ఉపాధ్యాయ సంఘాల నాయకులు హాజరై, తమ తమ సంపూర్ణ మద్దతును తెలియజేశారు. వారిలో పి ఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి మోపూరి వెంకట శివారెడ్డి, ఎస్ టి యు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇలియాస్ భాష, సంగమేశ్వర్ రెడ్డి, యుటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు, ఏపీయూఎస్ నాయకులు వెంకటరామిరెడ్డి హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఎస్సీ 2003 ఫోరం జిల్లా కార్యవర్గ సభ్యులు వీర ప్రతాప్, ప్రవీణ్ కిరణ్, సుధాకర్, శోభారాణి, సునీత, గంగాధర్, ఓబులేసు, 2023 డీఎస్సీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# పాకిస్తాన్ ఉగ్రవాదులు.. తస్మాత్ జాగ్రత్త..




కడప (కదిలించే వార్త) మే 07 : ఎల్లప్పుడు శాంతిని కోరుకునే మన దేశంలో అమాయకపు ప్రాణాలను బలిగొన్న ఉగ్రవాదులపై ధీటుగా సమాధానం చెప్పిన భారత సైన్యానికి ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ కడప జిల్లా 30 వ ఆంధ్ర బెటాలియన్ ఎన్ సీసీ మాజీ అధికారి, జిల్లా మేధావి సమాఖ్య అధ్యక్షుడు వివేకానంద రెడ్డి, ధన్యవాదాలు తెలిపారు. పర్యాటక ప్రదేశం పహల్గంలో ఉగ్రదాడి తర్వాత భారత సైన్యం చాకచక్యంగా వ్యవహరించి ఉగ్రస్థావరాలపై దాడులు చేసి ఉగ్రవాదులను హతమార్చడం హర్షణీయమన్నారు. ఇప్పటికైనా గుణపాఠం నేర్చుకోకుండా పాకిస్తాన్ కవ్వింపు చర్యలకు పాల్పడితే భారతదేశంలో ఉన్న ప్రతి పౌరుడు కూడా వారికి తగిన గుణపాఠం నేర్పించడానికి సంసిద్ధతతో ఉన్నారన్నారు. ఈ విషయాన్ని పాకిస్తాన్ ప్రభుత్వం గ్రహించాలని, ఎప్పటికీ శాంతియుతంగా ఉండాలని భారత దేశం కోరుకుందన్నారు. ఇరు దేశాల్లోని ప్రజలు కలిసిమెలిసి శాంతియుతంగా ఉందామా లేదా అని నిర్ణయించుకోవాల్సింది పాకిస్తాన్ ప్రభుత్వమే అని జిల్లా మేధావి సమాఖ్య అధ్యక్షుడు వివేకానంద రెడ్డి వక్కాణించి తెలియజేశారు. అవసరమైతే దేశంలోని ప్రతి పౌరుడు పాకిస్తాన్ పై యుద్ధానికి సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు.

## ఘనంగా వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవం



ఆత్మకూర్ /(కదిలించే వార్త) మే 07 : శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 332 ఆరాధన మహోత్సవం బుధవారం మండలంలోని నీరుకుళ్ళ గ్రామంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. తొలుత వీరబ్రహ్మేంద్రస్వామికి హోమ యజ్ఞాదులు, ప్రత్యేక పూజలు నిర్వహించారు . విశ్వబ్రాహ్మణ కుల బాంధవులు కార్యక్రమాన్ని ఆద్యాంతం తిలకించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ మహోత్సవానికి విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాదాన్ని పొనుగోటి ప్రభాకర చారి ఉమాదేవి దంపతులు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షులు సలేంద్ర వినోద్ ఆచార్య, ఉపాధ్యక్షులు ఉప్పునూతల అన్నమాచారి ,కోశాధికారి పోనుగోటి శ్రీనివాస్ చారి, కార్యవర్గ సభ్యులు పొనుగోటి సత్యనారాయణ ,ఉప్పునూతల కోటిలింగాచారి, పొనుగోటి కోటిలింగాచారి, రాజేశ్వర చారి, ఉప్పునూతల వీరాచారి, ఉప్పునూతల నరసింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## అంబెడ్కర్ పేరు పై విరాళాలు నిలిపివేయాలి

- కుల మతాలకు అతీతంగా అంబెడ్కర్ విగ్రహ ఆవిష్కరణ చేస్తాం..
- అంబెడ్కర్ పేరుతో వసూళ్లకు పాల్పడితే వారిపై చర్యలు తప్పవు
- ఆత్మకూరు అంబేడ్కర్ యువజన సంఘం



ఆత్మకూరు/ (కదిలించే వార్త) మే 07 : అంబెడ్కర్ ఆశయాలను కుల మతాలకు అతీతంగా కొనసాగించాలని ఆత్మకూరు అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు అన్నారు.బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలో కొందరి దళిత నాయకుల సమక్షంలో ఎవరి ప్రమేయం లేకుండా వేసిన అంబెడ్కర్ యువజన సంఘం కమిటీని రద్దు చేస్తున్నామని అంబెడ్కర్ సంఘానికి అధ్యక్షులు ఎవరు లేరని అంబెడ్కర్ యువజన సంఘం నాయకులు తేల్చిచెప్పారు. ఆత్మకూరు మండల కేంద్రంలో అంబెడ్కర్ విగ్రహ ఆవిష్కరణకు సరిపోను డబ్బులు సమకూర్చమని సంఘ నాయకులు మంద రవి,బరుపట్ల కిరీటి,సంగె మహేందర్ తెలిపారు. ఇకనుంచి అంబెడ్కర్ విగ్రహం అడ్డుపెట్టుకొని వసూళ్లకు పాల్పడితే ప్రత్యేక్షంగా చెర్యలు తీసుకుంటామని సంఘ నాయకులు అన్నారు.గతంలో అంబెడ్కర్ విగ్రహం పేరు పై జమచేసి నగదును స్వాధీనం చేసుకుంటామని వీలైనంత త్వరగా అంబెడ్కర్ విగ్రహ ఆవిష్కారణ చేస్తామని అంబెడ్కర్ విగ్రహ ఆవిష్కరణ పూర్తి అయ్యే వరకు మంద రవి,బరుపట్ల కిరిటీ,నత్తి చందర్,తనుగుల సందీప్,మంద చంద్ర మోహన్,బరుపట్ల అయోధ్య,సంగె మహేందర్,కొమ్ముల శ్రావణ్,కోగిల కోర్నెల్,కొందరి సంఘ నాయకులు బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మాజీ సర్పంచ్ నాగెల్లి సామెల్,అంబెడ్కర్ సంఘం నాయకులు తనుగుల సాయి కుమార్,తనుగుల రఘు,తనుగుల సురేష్,బరుపట్ల రమేష్,తనుగుల రవి,సంజీవ,నాగరాజు,సంపత్,మంద రాజు,మంద రవి,తనుగుల శంకర్,పెరుమాండ్ల ప్రభాకర్,పెరుమాండ్ల శ్రీనివాస్,పెరుమాండ్ల శివ ,తనుగుల ఆనందం,జన్ను కోటి,నత్తి వెంకట్,తదితరులు పాల్గొన్నారు

## నేటి నుంచి కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తు.

శింగనమల మండల తహసిల్దార్ బ్రహ్మయ్య.



శింగనమల (కదిలించే వార్త) మే 07: మండల పరిధిలోని గ్రామ సచివాలయ కేంద్రాలలో కొత్త రేషన్ కార్డులకు నేటి నుంచి దరఖాస్తు చేసుకోవచ్చని శింగనమల మండల తహసిల్దార్ బ్రహ్మయ్య తెలిపారు. బుధవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ పౌర సరఫరాల శాఖ కమిషనర్ విజయవాడ. మరియు అనంతపురం జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని. కొత్త రేషన్ కార్డు పొందాలన్నా. రేషన్ కార్డులో పేరు మార్చుకోవాలన్న. హౌస్ హోల్డ్ మ్యాపింగ్ తప్పనిసరిగా చేసుకోవాలి. రేషన్ కార్డులో కొత్తగా కుటుంబ సభ్యుల పేర్లు ఎక్కించుకోవచ్చు. రేషన్ కార్డు వద్దనుకుంటే తొలగింపునకు దరఖాస్తు చేసుకోవచ్చు. కుటుంబ విభజనలో భాగంగా కొత్త రేషన్ కార్డు మంజూరు చేస్తారు. రేషన్ కార్డులో చిరునామా మార్చుకోవచ్చు. తప్పులున్న సరిచేసుకోవచ్చు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వలస కూలీలకు రేషన్ కార్డు లేకపోతే కొత్త కార్డుకు దరఖాస్తు చేసుకోవడానికి వీలుంటుంది. మండల వ్యాప్తంగా అర్హులైన వారు కొత్త రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు.

## సమ్మర్ క్యాంపును సద్వినియం చేసుకోండి

-కూడేరు గ్రంథాలయాధికారిణి రాధా రాణి



కూడేరు(కదిలించే వార్త) మే 07: కాలాన్ని వృధా చేయకుండా గ్రంథాలయాల్లో నిర్వహించే సమ్మర్ క్యాంపులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయాధికారిణి రాధా రాణి సూచించారు సమ్మర్ క్యాంపులో భాగంగా బుధవారం కోడేరు గ్రంథాలయంలో విద్యార్థులకు ఆటల, పాటల పోటీలు నిర్వహించారు. కథలు చెప్పడంపై అవగాహన కల్పించారు. పలువురు విద్యార్థులు ఆటల్లో పాటల్లో తమ ప్రతిభను కనబరిచారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని రాధా రాణి తెలిపారు కార్యక్రమంలో సిబ్బంది వసంత , ఆరుద్య గౌడ్, పాఠకులు పాల్గొన్నారు.

## సజావుగా సాగిన సర్వసభ్య సమావేశం




కూడేరు (కదిలించే వార్త) మే 07: కూడేరులోని ఎంపీడీవో శ్రీశ్రీకార్యాలయంలో బుధవారం ఎంపీపీ నారాయణరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశం సజావుగా సాగింది. పలువురు ప్రజా ప్రతినిధులు ,అధికారులు ఆలస్యంగా రావడంతో గంట ఆలస్యంగా సమావేశం జరిగింది. ప్రజా ప్రతినిధులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పలు శాఖల అధికారులు సమావేశానికి హాజరు కాకపోవడంతో సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు అన్ని శాఖలు వచ్చేలా చూడాలని ఎంపీడీవోకు సూచించారు. అనంతరం అధికారులు వారి శాఖలకు సంబంధించి పలు అంశాలను వివరించారు కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దేవా కో ఆప్షన్ సభ్యుడు సర్దార్ వలి , సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు,ఎంపీడీవో కుల్లాయి స్వామి ,హౌసింగ్ డిఈ హనుమప్ప, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నాగ దివ్య, ట్రాన్స్ కో ఏఈ గౌస్, డాక్టర్ ఉషారాణి ,వెటర్నరీ డాక్టర్ శ్వేత ,ఏపిఎం దేవానంద ఫిలిప్స్ న్, ఏఓ విజయకుమార్, ఎంఈఓ మహమ్మద్ గౌస్, ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ తదితరులు పాల్గొన్నారు

## బాలికలను బాగా చదివించండి

-హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ఎండి షఫీ




కూడేరు (కదిలించే వార్త) మే 07: బాలికలను భారంగా చూడొద్దు.. మగ పిల్లలతో సమానంగా బాగా చదివించాలని నియోజకవర్గ హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ ఎండి. షఫీ తల్లిదండ్రులకు సూచించారు .బుధవారం కూడేరులోని హెల్త్ సబ్ సెంటర్ లో టీనేజీ ప్రెగ్నెన్సీ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బాల్యంలోనే గర్భవతి అయితే గర్భంలోని శిశువు ఎదుగుదల సరిగా ఉండదన్నారు .నెలలు నిండకనే ప్రసవించడం జరుగుతుందన్నారు. తల్లి బిడ్డలకు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు .కాబట్టి ఎవరు బాల్య వివాహాలను చేయవద్దని సూచించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్లు రవీంద్ర ,యశోద ,ఏఎన్ఎం చంద్రకళ ,అంగన్వాడి వర్కర్లు , ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ఖాళీ బిందెలతో పంచాయతీ కార్యాలయాన్ని ముట్టడించిన మహిళాలు

-నాలుగు నెలలుగా మంచి నీరు రాలేదన్న మహిళాలు



- వేంపల్లె.. (కదిలించే వార్త) మే 07 : స్థానిక రాజీవ్ నగర్ కాలనీలో ఉన్న ప్రజలకు త్రాగునీరు సరఫరా కాక పోవడంతో అ కాలనీకి చెందిన మహిళలు ఖాళీ బిందెలతో పంచాయతీ కార్యాలయాన్ని ముట్టడించి నిరసన తెలిపారు. అలాగే పంచాయతీ కార్యదర్శి బయటికి రావాలంటూ రాజీవ్ నగర్ మహిళాలు నినాదాలు చేశారు. గత 4 నెలలుగా రాజీవ్ నగర్ కాలనీలో ప్రజలకు తాగునీరు సరఫరా కావడం లేదని మహిళలు వాపోయారు. కాలనీలో నివాసం ఉంటున్న ప్రజలందరూ కూలీ నాలి చేసుకొని జీవనం సాగిస్తున్నామని అలాంటి ప్రజలకు నీటీ సరఫరాలో సిబ్బంది నిర్లక్ష్యం వహించడం జరగడంతో నీటి కోసం డబ్బులు ఖర్చు చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకొంటామని ఉత్తిత్తి ప్రకటనలు చేస్తున్నారని మహిళాలు అధికారులపై మండిపడ్డారు. తాగునీరు సరఫరా కాక పోవడంతో ఎన్నోసార్లు సిబ్బందికి మొరపెట్టుకున్నా ప్రయోజనం లేకుండా పోయిందని మహిళలు చెప్పారు. తాగునీరు కోసం పనులు కూడ విడిచి పెట్టి ఇంటి వద్దే ఉండాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. మంచి నీటి కుళాయిలకు తాగునీరు రాకపోవడంతో చిన్న పిల్లలు ఉన్న కుటుంబాలు చాలా అవస్థలు పడుతున్నారని చెప్పారు. రాజీవ్ నగర్ కాలనీలో చేతి బోర్లు కూడ లేవని దీంతో కుళాయిలకు వచ్చే నీటి కోసమే ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. రాజీవ్ నగర్ లో కొన్ని ప్రాంతాలకు మాత్రమే నీరు సరఫరా అవుతున్నదని కొన్ని ప్రాంతాలకు నీరు రావడం లేదని తెలిపారు. తాగునీరు సరఫరా చేసేంత వరకు ఇక్కడి నుండి కదలమని మహిళా మొండికి జరిగింది. అలాగే నీటి సరఫరా చేసే సిబ్బందిని కూడ మహిళాలు నీలదీశారు. దీంతో పంచాయతీ కార్యాలయంలో ఉన్న పులివెందుల డిఎల్ పిఓ రమాదేవి, పంచాయతీ కార్యదర్శి రామసుబ్బారెడ్డిలు బయటికి వచ్చి తాగునీటి సమస్యను తొందరలో పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఖాళీ బిందెలతో వచ్చిన మహిళలు వెనుదిరిగారు. ఉన్న వనరుల మేరకు తాగునీటి ఇబ్బందులు తొలగించేందుకు బోర్లను మరమ్మతులు చేస్తామని ఇఓ చెప్పారు. ఇఓగా బాధ్యతలు చేపట్టి కొద్ది రోజులు మాత్రమే అయ్యిందని ఆయా ప్రాంతాలను పరిశీలించి తాగునీటి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. పంచాయతీ ఖాజనలో డబ్బులు లేవని ఆర్ డబ్ల్యుఎస్ అధికారులతో చర్చించి నీటి సమస్యను పరిష్కరించేందుకు జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఇఓ చెప్పారు. నీటి సరఫరా చేసే సిబ్బంది కూడ నీటి సమస్యపై ప్రజలను అడిగి అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## ఆర్డీటీ ఎఫ్‌సీఆర్ఏ పునరుద్ధరణపై మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డికి ఇన్నాళ్లు గుర్తుకు రాలేదా?

### మౌనం వహించడం ఎందుకో.? గతంలో ఎందుకు స్పందించ లేక పోయారని సూటిగా ప్రశ్న వేసిన ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు.



ధర్మవరం (కదిలించే వార్త) మే 07: ఆంధ్రప్రదేశ్‌లో రాయలసీమ ప్రాంతంలో 55 సంవత్సరాలుగా నిరుపేదలకు వైద్య, విద్య, ఉపాధి, మహిళా సాధికారత వంటి రంగాల్లో సేవలందిస్తున్న రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) సంస్థకు విదేశీ విరాళాల స్వీకరణకు అవసరమైన ఎఫ్‌సీఆర్ఏ (ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్) పునరుద్ధరణ నిలిపివేయబడింది అన్న విషయం రాష్ట్ర అందరికీ తెలిసిన విషయమే.ఈ నేపథ్యంలో, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి గత కొన్ని నెలలుగా మౌనంగా ఉంటూ, నేడు బత్తలపల్లి లో ర్యాలీ నిర్వహించడం హాస్యాస్పదంగా ఉందని వారు హరీష్ బాబు తెలిపారు. ప్రస్తుతం ఆర్డీటీకి మద్దతుగా ర్యాలీలు నిర్వహిస్తూ, సంస్థకు ఎఫ్‌సీఆర్ఏ పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేస్తున్నారు కదా అయితే, గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలోనే ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ పునరుద్ధరణ నిలిపివేయబడినప్పుడు ఆయన ఎందుకు స్పందించలేదు? వారు మరోసారి గుర్తు చేశారు. కేతిరెడ్డి పదవీకాలం ఇంకా ఒకటిన్నర సంవత్సరం ఉండగానే ఆర్డిటికీ ఈ రెన్యువల్ సమస్య వచ్చిన విషయం కేతిరెడ్డికి తెలిసినా.అప్పుడు ఆయన ఎందుకు స్పందించలేదని వారు మండిపడ్డారు. గుడ్ మార్నింగ్ కార్యక్రమం నిర్వహిస్తున్న సమయంలో ఎన్నోసార్లు ఆర్డిటి పట్ల చులకనగా మాట్లాడిన సంగతి కేతిరెడ్డి మరిచిపోయారా ? గుడ్ మార్నింగ్ మీద ఉన్న శ్రద్ధ ఆర్ డి టి సంస్థ పై ఎందుకు ఆ రోజే స్పందించలేదని వారు ప్రశ్నించారు. ప్రజలు ప్రభుత్వ ఇళ్ల మంజూరు గురించి కేతిరెడ్డిని అడుగగా “ వాడు ఆర్డీటీ వాడు కట్టించలేదా ? వాడిని అడిగారా “ అని ఆర్డీటీ సంస్థని వాడు, వీడు అని దూషించి ఇప్పుడు వారికి మద్దతుగా ర్యాలీలు నిర్వహిస్తే ప్రజలు నమ్మరు అని వారు స్పష్టంగా తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి హయాంలో నియోజకవర్గం ఎంత అభివృద్ధి చెందింది? ఎంత కబ్జాకు గురిచేసింది? ప్రజలకు తెలుసునని తెలిపారు. అధికారంలో ఉన్నప్పుడు ఆర్డిటిని దూషిస్తూ ఇప్పుడు ముసలి కన్నీరు కార్చడం మీకు తగునా ? అని ప్రశ్నించారు. అప్పట్లో కేతిరెడ్డి మౌనం ఎందుకు మౌనం వహించారు. ఇప్పుడు ఈ ఆకస్మిక ప్రేమ ఆర్డిటిపై ఎందుకు వచ్చింది? ఈ నేపథ్యంలో, కేతిరెడ్డి ఇప్పుడు ఆర్డీటీకి మద్దతుగా మాట్లాడటం రాజకీయ లబ్ధి కోసమేనని స్పష్టం చేశారు. ప్రజలు ఈ అంశాన్ని గమనించాలని వారు తెలిపారు. ఈ ఆర్ డి టి సంస్థ యొక్క సమస్యను రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో త్వరలోనే చర్చించి పరిష్కార దిశగా కృషి చేస్తుందని తెలిపారు. ఆర్డిటికీ ఎన్డీఏ ప్రభుత్వం ఎల్లప్పుడు మద్దతుతో పాటు అండదండలుగా ఉంటుందని వారు స్పష్టం చేశారు. ఆర్డిటి విషయమై ఎన్డీఏ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో కూడా చర్చిస్తున్నట్లు వారు తెలిపారు. ఆర్డిటి సంస్థ ప్రజలందరికీ అని, ఇందుకు ఎన్డీఏ ప్రభుత్వం భవిష్యత్తులో అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని హరీష్ బాబు తెలిపారు.

## కాలువలో పడి ముగ్గురు మృతి





యల్లనూరు (కదిలించే వార్త) మే 07: అనంతపురం జిల్లా:యల్లనూరు మండలం కల్లూరు గ్రామ సమీపంలో పులివెందుల బ్రాంచ్ కెనాల్ లో బట్టలు ఉతకడానికి వెళ్లి ముగ్గురు మృతి...... మృతులు కల్లూరు గ్రామానికి చెందిన నాగలక్ష్మమ్మ, (65) లిడియా (9) , జాషువా డానియల్ (7).. మృతురాలు నాగలక్ష్మమ్మ బట్టలు ఉతుకుతుండగా మనవడు, మనవరాలు నీటిలో ఆడుకుంటుండగా మునిగిపోయారు... నీటిలో మునిగిపోయిన మనుమడు , మనవరాలిని కాపాడడానికి వెళ్లిన నాయనమ్మ నాగలక్ష్మమ్మ కూడా మృతి...

## వివాహానికి ఆర్థిక సహాయం అందజేసిన బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి



గార్లదిన్నె (కదిలించే వార్త) మే 07: అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలం ఇల్లూరు గ్రామంలో నివాసంఉంటున్న ఆంజనేయులు కుమారుడు నరేష్ వివాహంకు ?10000 ఆర్థిక సహాయం చేసిన లినిరుపేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి ఉమ్మడి అనంతపురం జిల్లా బ్యాంక్ చైర్మన్ మరియు శింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యుడు ముంటిమడుగు కేశవరెడ్డి ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల వివాహాలకు ఆర్థిక సహాయం అందించడం ఎంతో సంతోషకరం వారి వైవాహిక జీవితం ఆనందంగా సుఖ సంతోషాలతో ఉండాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు మండల కన్వీనర్ పాండు, మాజీ సర్పంచ్ సుంక,గ్రామ కమిటీ అధ్యక్షుడు నరేంద్ర, తిరుమలేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు



నల్లబెల్లి (కదిలించే వార్త) మే 07:ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు నల్లబెల్లి మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం నల్లబెల్లి మండల అధ్యక్షుడు నీలా వెంకటేశ్వర్లు గుప్తా ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగాయి. పురోహితులు శ్రీనివాస్ శర్మ పూజా ప్రాంగణాన్ని సంప్రోక్షణ చేసి సకల దేవతలను ఆవాహనం చేయించిన అనంతరం వాసవి మాతకు ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు. అనంతరం ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్యవైశ్య మహాసభ జిల్లా కోశాధికారి గందె శ్రీనివాస్ గుప్తా పాల్గొని మాట్లాడుతూ పాడిపంటలు వ్యాపార వాణిజ్యాలు ఎలాంటి ఆటంకం లేకుండా నిర్విరామంగా కొనసాగాలని వాసవి మాత కు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. దేశాన్ని పట్టిపీడిస్తున్న తీవ్రవాదాన్ని నిర్మూలించి ప్రశాంత ప్రపంచం విలసిల్లాలని కోరినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల కార్యదర్శి గంగిశెట్టి నాగభూషణ్. కోశాధికారి మురికి మనోహర్రావు. పట్టణ సంఘం అధ్యక్షుడు మురికి రవీందర్. వాసవి మహిళ మండల అధ్యక్షురాలు. గందె శ్రీలత. సభ్యులు గంగిశెట్టి శ్రీనివాస్ గుప్తా పుల్లూరి శివప్రసాద్. బచ్చు రాజయ్య. వెలగందుల వీరయ్య. హరీష్ నీల రమాదేవి. మురికి సంధ్య. గంగిశెట్టి విజయలక్ష్మి. రమాదేవి. పురం కళావతి రామంచ ధనలక్ష్మి. రాజకుమారి.బచ్చు జ్యోతి. స్వరాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారస్తులకు శుభవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ
ధర్మవరం డిపో
వ్యాపారస్థులకు శుభవార్త

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1 | ధర్మవరం | OS-9-B | 10X20 | ఖాళీ స్థలం | BAKERY, SWEETS & COOL DRINKS, FRUIT JUICE & LASSY | 1,01,000/- |
| 2 | ధర్మవరం | OS-08-B | 9X12.6 | ఖాళీ స్థలం | GODOWN | 10,000/- |
| 3 | ధర్మవరం | OS-8A | 07X20 | ఖాళీ స్థలం | INTERNET, XEROX, MOBILES | 10,000/- |
| 4 | ధర్మవరం | OS 17 | 30X20 | ఖాళీ స్థలం | GODOWN | 20,000/- |
| 5 | ధర్మవరం | OS-06 | 15X20 | ఖాళీ స్థలం | MILLETS & COOLDRINKS | 32,000/- |

పూర్తి వివరములకు : 9959225859, 6303151302, 7382861410, 7382860501 నంబర్లను సంప్రదించవచ్చును.
డిపోమేనేజర్, ధర్మవరం

ధర్మవరం (కదిలించే వార్త) మే 07: ధర్మవరం డిపో పట్టణంలోని ఆర్టీసీ డిపోలో ఖాళీ స్థలములకు టెండర్లు ఆసక్తిగల వ్యాపారస్తుల నుండి దరఖాస్తు కోరడం జరిగింది. ప్రతి షాపులకు ఐదు సంవత్సరము ల గడువుతో వ్యాపార నిర్వహణ అనుమతి ఉంటుంది. 1.బేకరీ స్వీట్స్ అండ్ కూల్ డ్రింక్స్ అండ్ ఫ్రూట్ జ్యూస్ అండ్ లస్సి 2. గోడౌన్ 3. ఇంటర్నెట్ జిరాక్స్,మొబైల్స్4.గోడౌన్ 5. మిల్లెట్స్ అండ్ కూల్డ్రింక్స్ లాంటి వ్యాపారాలను నడుపుకోవచ్చునని తెలియజేయడం జరిగింది. టెండర్ దరఖాస్తుకు 101000/ రూపాయల నుండి 10000/,20000/,32000/( ఆయా షాపులను బట్టి ధర ) చెల్లించవలసి ఉంటుందని తెలిపారు ఆసక్తి గలవారు ఈనెల ఆరవ తేదీ నుండి 16వ తేదీ వరకు డిపో మేనేజర్ కార్యాలయం ధర్మవరం నందు ఉదయం 10:30 నుండి సాయంత్రం ఐదు గంటల లోపల ( ఆఫీస్ పని దినములలో)రూ,, 885 లు చెల్లించి టెండర్ పారమును పొందవచ్చును. 17.05.2025( శనివారం) జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయము పుట్టపర్తి నందు ఉదయము 10:30 నిమిషముల నుండి మధ్యాహ్నము రెండు గంటల లోపున టెండర్ బాక్స్ నందు వేయవలసి ఉంటుంది మరియు మధ్యాహ్నము మూడు గంటల నుండి టెండర్లు తెరవబడును. పూర్తి వివరములకు 9959225859,6303151302,7382861410,7382860501 నెంబర్లను సంప్రదించవచ్చును. ఇట్లు డిపో మేనేజర్ ధర్మవరం.

## మెరుగైన ఫలితాలు సాధించడం హర్షనీయం

సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి బాలవీరాంజనీయ స్వామి




పులివెందుల (కదిలించే వార్త) మే 07: పదోతరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో పులివెందులకు చెందిన ఎస్సీ బాలికల వసతి గృహం విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన హాస్టల్ వార్డెన్ నాగేశ్వరమ్మ కృషి అభినందనీయమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి బాలా వీరాంజనేయ స్వామి,కమీషనర్ లావణ్య లు పేర్కొన్నారు. బుధవారం అమరావతిలోని తుమ్మలపల్లె కళా క్షేత్రంలో పదోతరగతిలో జిల్లాలోనే మంచి మార్కులు సాధించిన ఎస్సీ సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహం విద్యార్థినైనా ఎ. శ్రీబిందు లతను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి బాలా వీరాంజనేయ స్వామి, కమీషనర్ లావణ్య లు ఘనంగా సత్కరించి ప్రశంస పత్రాన్ని, షీల్డ్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు అనేక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తున్నట్లు చెప్పారు. పదవ తరగతిలో అందరూ గర్వించ దగ్గటట్లు ఫలితాలు పులివెందుల ఎస్సీ హాస్టల్ విద్యార్థులు సాధించడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి ప్రణాళిక బద్దంగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత పుస్తకాలతో పాటు అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతమ్మ, ఎఎస్ డబ్ల్యూ రామాంజనేయులు, హాస్టల్ వార్డెన్ నాగేశ్వరమ్మలను మంత్రి, కమీషనర్ అభినందించారు.

## 47 వ డివిజన్ లో దామోదర సంజీవయ్య వర్ధంతి వేడుకలు

కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు షేక్ అజ్గర్



హనుమకొండ (కదిలించే వార్త) మే 07: గ్రేటర్ వరంగల్ 47 వ డివిజన్ కాజిపేట బాపూజీ నగర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు షేక్ అజ్గర్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 47 డివిజన్ కాంగ్రెస్ పార్టీ దళిత నాయకుడు మైసారపు సిరిల్ లారెన్స్ మీడియాతో మాట్లాడుతూ 1972లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండవ తొలి దళిత ముఖ్యమంత్రిగా దామోదర సంజీవయ్య పనిచేశారని, రెండుసార్లు అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా కూడ పని చేశారని ఆయన సేవలను కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ తొలి దళిత అధ్యక్షునిగా 38 సంవత్సరాల చిన్న వయసులో పనిచేశారని గుర్తు చేశారు. ఇట్టి కార్యక్రమంలో ఇప్ప శ్రీకాంత్, సిల్వేరు విజయభాస్కర్, తమ్ముడి మధు, తిరుపతి, శ్రీనివాస్, బొబ్బిలి నాగరాజు, అలీమ్ భాయ్ పోగుల శ్రీనివాస్, దార్ల రాజ్ కుమార్, మాతంగి స్వామి, భద్రయ్య, డిసి మౌళి,దుప్పటి శరత్, ప్రభాకర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కదిలించే వార్త తెలుగు దినపత్రిక
గురువారం- 08 - మే - 2025

# గ్రామ రెవెన్యూ సంఘాల ఏర్పాటు



పులివెందుల (కదిలించే వార్త) మే 07: కడప అధ్యక్షులు సమక్షంలో జిల్లా పులివెందుల డివిజన్ పులివెందుల మండలం గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం ఎన్నుకోవడం జరిగింది. ఇందులో భాగంగా అధ్యక్షుడు సి రామాంజనేయులు ఉపాధ్యక్షుడు బి . మార్క్, సెక్రెటరీ బాబు , ట్రెజరర్ ఏకాశి ఆంజనేయులు, జాయింట్ సెక్రెటరీ మెన్ పిచ్చి పాటి శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ ఉమెన్ భార్గవి , ఈసీ మెంబర్ మెన్ షేక్ మొహమ్మద్ రఫీ, సెక్రటరీ ఉమెన్ భవ్య, ఆర్గనైజర్ సెక్రెటరీ పర్వతం అంకన్న, పబ్లిసిటీ సెక్రటరీ కొర్రపాటు ఓబులేసు ఈ విధంగా పులివెందుల మండలంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.

# క్రిస్టియన్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ

## కన్వీనర్ పాస్టర్ అశోక్ పాల్



హనుమకొండ (కదిలించే వార్త) మే 07: గ్రేటర్ వరంగల్ క్రిస్టియన్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో బుధవారం అంబేద్కర్ జంక్షన్ నుండి కలెక్టరేట్ వరకు నిర్వహించిన శాంతి ర్యాలీ విజయవంతం అయ్యిందని ర్యాలీ కన్వీనర్ పాస్టర్ అశోక్ పాల్ మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజమండ్రిలో హత్య గావించబడ్డ పాస్టర్ పగడాల ప్రవీణ్ కుమార్ , కాశ్మీర్లో ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన పర్యాటక మృతుల జ్ఞాపకార్థం హన్మకొండ అంబేద్కర్ జంక్షన్ నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు ఉమ్మడి వరంగల్ జిల్లా క్రిస్టియన్ సోదరులు పాస్టర్లు సంఘ కాపరులు నగరవాసులు శాంతి ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం శాంతి ర్యాలీ కన్వీనర్ అశోక్ పాల్ మీడియాతో మాట్లాడుతూ ఈ ఘటనకు పాల్పడిన వ్యక్తులను తీవ్రంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. భారతదేశం లౌకిక రాజ్యమని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం హిందూ, ముస్లిం, క్రైస్తవ మతస్తులు ఐకమత్యంతో కలిసి మెలిసి ఉండాలని మతాలు వేరు ఐన దేవుడు ఒక్కడేనని సూచించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రతి ఒక్క భారతీయుడు సైనికుని గా పని చేయాలని కోరారు. ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఏసుప్రభు ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ సోదరులు సోదరీమణులు పాస్టర్లు సంఘ కాపరులు తదితరులు పాల్గొన్నారు.

# కన్సల్టెన్సీ కార్యాలయాన్ని ప్రారంభించిన కడప జిల్లా ఉపాధ్యక్షుడు



తొండూరు (కదిలించే వార్త) మే 07: వేవ్ పాత్ టెక్నాలజీస్ ట్రైనింగ్ డెవలప్మెంట్ కన్సల్టెన్సీ కార్యాలయాన్ని సిరిపిరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, తీర్నాతి పవన్ నాయుడు ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా కడప జిల్లా ఉపాధ్యక్షుడు డివి శశికాంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ వేర్ హౌస్ డైరెక్టర్ అంకిరెడ్డి సురేష్ రెడ్డి లు బుధవారం పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

# భారత్ దెబ్బ రుచి ఎలా ఉంటుందో పాక్ కు చూపించారు

## ఆపరేషన్ సింధూర్ పై ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం



అనంతపురం, (కదిలించే వార్త) మే 07: భారత్ దెబ్బ కొడితే ఎలా ఉంటుందో.. ఇప్పుడు పాకిస్తాన్ కు బాగా తెలిసి వచ్చిందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఆపరేషన్ సింధూర్ పై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైనందుకు ఎంతో ఆనందంతో పాటు గర్వంగా కూడా ఉందన్నారు. పాక్ ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం చేసిన ఈ ఆపరేషన్ దేశ ప్రజల గుండెల్లో ధైర్యాన్ని నింపిందన్నారు. ఎక్కడా పౌరులను లక్ష్యం చేయకుండా ఉగ్రమూకల స్థావరాలపైనే గురి పెట్టడం మన దేశ సైనికులకున్న విలువలను ప్రపంచానికి చాటి చెప్పినట్లైందన్నారు. అను నిత్యం ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ ఎంతో మందిని భారత్ మీద ఉసిగొల్పి పాకిస్థాన్ నరమేధం సృష్టిస్తున్నారన్నారు. అందుకే ప్రధాన మంత్రి మోదీ ఇలాంటి కఠిన నిర్ణయం తీసుకున్నారన్నారు. ఉగ్రమూకలను ఏరివేసే వరకు భారత సైన్యం విశ్రమించకూడదని దేశం మొత్తం మీ వెంట ఉందన్నారు. ఇందుకోసం ప్రధాన మంత్రి మోదీ ఎలాంటి నిర్ణయం తీసుకున్నా ఎన్డీయే కూటమి, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు దేశ ప్రజలందరి మద్దతు ఉంటుందన్నారు. ఆపరేషన్ సింధూర్ ని విజయవంతమైన నేపథ్యంలో అనంతపురం అర్బన్ నియోజకవర్గ ప్రజల తరుపున సెల్యూట్ చేస్తున్నట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తాం. కాంగ్రెస్ పార్టీ నాయకుడు తుంపర్తి పరమేష్.



ధర్మవరం (కదిలించే వార్త) మే 07: ధర్మవరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరపున మెరుగైన సేవలు అందిస్తామని ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన తుంపర్తి పరమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎన్జీవో హెూం లో వారు విలేకరులతో మాట్లాడుతూ తాను టిడిపి హయాంలో ప్రజలకు ఎటువంటి సేవలు చేయలేకపోయానని, నా ఇష్టంతో నేను కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని, ఇందుకు సహకరించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల, రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ, మాజీ ఎమ్మెల్యే చెన్నారెడ్డి కుమార్తె ఉమా, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీని గ్రామీణ స్థాయి నుంచి పట్టణ సాయి వరకు అభివృద్ధి పరిచేలా తనవంతు కృషి చేస్తానని తెలిపారు. తదుపరి పహల్గామ్‌లో మృతి చెందిన వారికి వారు సంతాపం తెలుపుతూ నివాళులర్పించారు. పాకిస్తాన్ కి బుద్ధి చెప్పేంతవరకు గట్టి చర్యలు చేపట్టాలని ప్రధానమంత్రి మోడీని కోరారు. అనంతరం ఆర్డీటి విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెనువెంటనే చర్యలు చేపట్టి ఆర్డిటి సంస్థను కాపాడాలని వారు కోరారు. ఆర్ డి టి దేశంలోనే ప్రముఖ సేవలు అందించుటలో మంచి గుర్తింపు పొందిందని, వేలాదిమంది పేద ప్రజలకు వివిధ సేవలను అందిస్తోందని వారు గుర్తు చేశారు. అలాంటి ఆర్టీసీ సంస్థను నిర్వీర్యం చేయకుండా తిరిగి సేవలు అందించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటూ, రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని తెలిపారు. అట్లు కానీ ఎడల కాంగ్రెస్ పార్టీ ద్వారా ఉద్యమాలు, చర్చలు జరుపుతామని తెలిపారు. ఆర్డిటి ప్రజలకు ఆక్సిజన్ లాంటిదని తెలిపారు. భవిష్యత్తులో ప్రజలు మద్దతు ద్వారా పార్టీకి న్యాయం చేసేలా పోరాటాలు సలుపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్, పతి, రాజు, మురళి పాల్గొన్నారు.

# కబ్జా భూములను ప్రజా ప్రయోజనాలకే మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు.

**ధర్మవరం అభివృద్ధికి బీజేపీ కంకణబద్ధత మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు.**

**మండల అభివృద్ధికి ప్రభుత్వ భూముల వినియోగం తప్పనిసరి మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు స్పష్టం.**




ముదిగుబ్బ (కదిలించే వార్త) మే 07:- రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాలకు మేరకు ధర్మవరం నియోజకవర్గం ముదిగుబ్బ మండల కేంద్రంలోని కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూములను బుధవారం మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పర్యవేక్షించి మండల అధికారులతో, రెవెన్యూ అధికారులతో మాట్లాడి గత పాలకుల కాలంలో అక్రమంగా కబ్జాకు గురై భద్రత కోల్పోయిన ప్రభుత్వ భూములను న్యాయపూర్వకంగా తిరిగి స్వాధీనం చేసుకొని ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించాల్సిన అవసరాన్ని ఆయన స్పష్టం చేశారు. మండల అభివృద్ధి దృష్ట్యా ఈ భూములను ఉపయోగించాల్సిందిగా ఆయన అధికారులను కోరారు. ఆనంతరం, స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన హరీష్ బాబు, ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని వైద్య సిబ్బందికి సూచించారు. వైద్య సిబ్బంది కూడా వెంటనే స్పందిస్తూ తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు అదేవిధంగా, త్రాగునీటి కోసం ఆసుపత్రిలో బోర్ అవసరమని వైద్య సిబ్బంది కోరిన నేపథ్యంలో, హరీష్ బాబు గారు వెంటనే ఎంపీడీవో గారితో ఫోన్ ద్వారా సంప్రదింపులు జరిపారు. దీనిపై ఎంపీడీవో సానుకూలంగా స్పందించి, నాలుగు రోజులలోగా బోర్ పనులు పూర్తి చేసి తాగునీటి సౌకర్యాన్ని కల్పిస్తామని హామీ ఇచ్చారు. తదనంతరం ఎన్డీఏ కూటమి నాయకత్వంలో ప్రజా అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధికి ఊతమిస్తాయని హరీష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిగుబ్బ బీజేపీ సీనియర్ నాయకులు మాలపాటి రామకృష్ణ, మండల బిజెపి అధ్యక్షులు అంజన్ రెడ్డి, గడ్డం ఓబిరెడ్డి, గంగాధర్ రెడ్డి, దాము, ధర్మవరం పోతుకుంట రాజు, సుబ్బారావు పేట పవన్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మన్యం వీరుడు అల్లూరి సీతా రామరాజు స్పూర్తి, వారి ఆదర్శ బాటలో నడవాలి.

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.





అనంతపురం,(కదిలించే వార్త) మే 07: మన్యం వీరుడు అల్లూరి సీతా రామరాజు స్పూర్తి, వారి ఆదర్శ బాటలో మనందరం నడవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. పేర్కొన్నారు.బుధవారం ఉదయం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, మాట్లాడుతూ.అల్లూరి సీతారామరాజు గారు ఆంధ్రప్రదేశ్ లో పుట్టడం అందులోనూ మన తెలుగు వాడిగా పుట్టడం మనం గర్వించదగ్గ విషయమని తెలిపారు. గతంలో నేను ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రంపచోడవరం, పార్వతీపురం వివిధ గిరిజన ప్రాంతాలలో పనిచేయడం శ్రీ అల్లూరి సీతారామరాజు గారు తిరిగిన ప్రాంతాలలో సందర్శించడం జరిగిందన్నారు. అల్లూరి సీతారామరాజు గారు 27 సంవత్సరాలు మాత్రమే జీవించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బ్రిటిష్ వారికి విరుద్ధంగా రెండున్నర సంవత్సరాలు బ్రిటిష్ వారు అటవీ ప్రాంతాన్ని దోపిడి చేసి అటవీ సంపదను దోచుకెళ్లే విధంగా చట్టాన్ని రూపొందించుకొని అటవీ సంపదను దోచేసే క్రమంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా గిరిజనుల కు అండగా ఉండి గిరిజనుల హక్కులను సాధించేదుకు కృషి చేశారని, వారు చేసిన విప్లవం స్వాతంత్ర పోరాటానికి కూడా ఒక పెద్ద నాయకుడిగా, విప్లవ వీరుడిగా నిలిచిపోయిన గొప్ప వ్యక్తి అని కొనియాడాడు. మొదటి ప్రపంచ యుద్ధం జరిగే సమయంలో సముద్ర మార్గాన టేకు చెట్లను తీసుకెళ్లేందుకు కష్టంగా ఉన్న తరుణంలో ఎక్కడెక్కడ టేకు చెట్లు, అటవీ సంపదలు ఉన్నాయో ఆ ప్రాంతాలనుగుర్తించి వాటిని యూరప్, పశ్చిమ దేశాలకు రోడ్డు ఇతరత్రా మార్గాలలో తరలించేందుకు బ్రిటిష్ వారి ప్రయత్నంలో భాగంగా మన రాష్ట్రంలో కొన్నిచోట్ల డిపోలలో ఏర్పాటుచేసి మొదటిగా అక్కడ డిపోలకు తరలించేందుకు కొంతమంది అధికారులను నియమించి వారి ద్వారా ఆ డిపోలకు ఎక్కువ మొత్తంలో చెట్లను నరికి తరలించిన అధికారులకు పదోన్నతులు, జీతభత్యాలు పెంచడం తో అధికారులు పోటీపడి గిరి సంపదను దోచుకెళ్లే విధంగా బ్రిటిష్ వారు దోపిడీని మొదలుపెట్టారని, ఆ దోపిడీని అరికట్టేందుకు అల్లూరి సీతారామరాజు లాంటి వీరులు తయారవ్వడం జరిగిందని అన్నారు. గిరిజనులు కొండ ప్రాంతాలలో నివసించే వారిని , చెట్లు, అడవి సంపదను దైవంగా భావిస్తారని తెలిపారు. అల్లూరి సీతారామరాజు గారు పార్వతీపురం నుండి రంపచోడవరం వరకు నడక దారిలో వారి సహచరులతో కలసి పల్లెలలో, గ్రామసభలను ఏర్పాటు చేసి వారి హక్కుల గురించి వారికి తెలియజేసి చైతన్యవంతులు గా తయారు చేసేందుకు కృషి చేశారని, వారు చేసిన పోరాట ఫలితంగా ప్రస్తుత ప్రభుత్వాలు గిరిజనులకు వివిధ రకాల పథకాలను ఫలాలను అందిస్తున్నాయిని తెలిపారు.ప్రకృతి లో భాగంగా గిరిజనులు ఉంటారని అటవీ సంపద వారికే చెందే విధంగా చూడాలని ఈరోజు కి కూడా భారతదేశ ప్రభుత్వం ఫారెస్ట్ రైట్స్ యాక్ట్ నందు గిరిజనులకు అనుకూలంగా రాయడం జరిగిందని ఈరోజుకి కూడా దానిని ప్రభుత్వం అనుసరిస్తున్నదని తెలిపారు. ఇవన్నీ కూడా అల్లూరి సీతారామరాజు గారు చేసిన కృషి ఫలితంగా ప్రభుత్వాల అమలు చేస్తున్నాయని అన్నారు. ఇది చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు. మనందరం అల్లూరి సీతా రామరాజు స్పూర్తితో వారి ఆదర్శ బాట నందు నడవాలని వెనుకబడిన కులాల వారికి తమ వంతు సహాయం సహకారం అందించాలని, తద్వారా సమాజంలో వారు మెరుగైన స్థితికి చేరుకునేలా కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్,డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా కలెక్టర్ కార్యాలయం ఏ ఓ అలెగ్జాండర్, జిల్లా టూరిజం అధికారి జయ కుమార్ బాబు, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, ట్రైబల్ స్కూల్ ప్రిన్సిపాల్ పార్వతి అధికారులు అనధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో పటిష్ట భద్రత

**ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టండి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.**

**ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రదేశాలలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలి**

**జిల్లా ఎస్పీ పి.జగదీష్**





అనంతపురం, (కదిలించే వార్త) మే 07: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు జిల్లాలో పర్యటించే ప్రాంతాలలో అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) ద్వారా పటిష్ట భద్రత చర్యలు చేపట్టారు. ఈనెల 09వ తేదీన గౌరవ ముఖ్యమంత్రి గారు ఉరవకొండ నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామంలో హంద్రీనీవా సుజల స్రవంతి ( హెచ్ఎన్ఎస్ఎస్) కాలువ వెడల్పు పనులను పరిశీలించేందుకు విచ్చేయనున్నారు. ఈనేపథ్యంలో బుధవారం ఛాయాపురం గ్రామ పరిసరాలలో పర్యటించే ప్రదేశాలలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, ఐపీఎస్ మరియు ఎస్.ఎస్.జి ఆఫీసర్స్ కలిసి అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) నిర్వహించి అన్ని భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కాన్వాయ్ కి సంబంధించిన రూట్ ను పరిశీలించారు. హెలిప్యాడ్, హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ వెడల్పు పనుల ప్రదేశాలు, సభా వేదిక ప్రదేశాన్ని మరియు చుట్టూ ఉన్న ప్రాంతాన్ని, పార్కింగ్ స్థలాలు వద్ద బందోబస్తు మరియు భద్రత ఏర్పాట్లను సమీక్షించి అధికారులకు జిల్లా కలెక్టర్, ఎస్పీలు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. హెలిప్యాడ్ ను వెంటనే సిద్ధం చేయాలని, మార్కింగ్ ఇవ్వాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేపట్టాలని, అంబులెన్స్, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలన్నారు. హెలిప్యాడ్ వద్ద హెచ్ఎన్ఎస్ఎస్ అధికారులతో రాష్ట్ర ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించేందుకు అవసరమైన గదిని ఏర్పాటు చేయాలన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ కాలువలో గురువారం మధ్యాహ్నంలోగా పనులన్నీ పూర్తి అయి సిద్ధంగా ఉండాలన్నారు. కాలువ వెడల్పు చేస్తే ఎలా ఉంటుంది, పనులు చేయకముందు ఎలా ఉంటుంది అనేది స్పష్టంగా తెలిసేలా పనులు చేయాలన్నారు. కాలువలో నీరు ఉండరాదని, చాలా వేగంగా పనులు పూర్తి చేయాలన్నారు. ప్రజావేదిక వద్ద ఏర్పాట్లను పూర్తిచేయాలని, సభలోకి విఐపిలు, ప్రజలు వచ్చిపోయేందుకు అవసరమైన దారులను ఏర్పాటు చేయాలన్నారు. ప్రజావేదిక వద్ద కంప చెట్లను తొలగించాలన్నారు. హెలిప్యాడ్, సభా వేదిక, తదితర ప్రాంతాలో ఏఎస్ఎల్(అడ్వాన్సుడ్ సెక్యూరిటీ లైయిజన్) నిర్వహించి అధికారులు చేపట్టవలసిన ముందస్తు ఏర్పాట్లు, భద్రతా చర్యలపై దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్, ఐపీఎస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రదేశాలలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, సిఎంఓ కార్యాలయం అధికారులు దినేష్, ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ అధికారులు (ఐ.ఎస్.డబ్ల్యూ.ఓ), ఏఎస్పి రమణమూర్తి, అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు, గుంతకల్ ఆర్డీవో శ్రీనివాసరెడ్డి, కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత బాబు, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ రాజా స్వరూప్ కుమార్, ఆర్.అండ్.బి ఎస్ఈ రాజగోపాల్, మార్కెటింగ్ ఎడి సత్యానారాయణచౌదరి, సర్వే ఏడి రూప్ల నాయక్, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు వేగంగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.





అనంతపురం, (కదిలించే వార్త) మే 07: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. ఆదేశించారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా ఉరవకొండ నియోజకవర్గం వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామంలోనున్న మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఆయా శాఖల జిల్లా అధికారులతో ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమానికి గ్రామస్తులు, కార్యకర్తలు, ఆయకట్టుదారులు, అందరూ కలిసి 3,000 మంది హాజరయ్యేలా చూడాలని, ఇందుకోసం మొబులైజేషన్ చేయాలన్నారు. శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టాలని, అన్నిచోట్ల శుభ్రంగా ఉండాలని, ఎక్కడ ప్లాస్టిక్ పేపర్లు ఉండకుండా చూసుకోవాలని డిపిఓని ఆదేశించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వద్ద షామియానా ఏర్పాటు చేయాలన్నారు. ప్రజా వేదిక సభ వద్ద ప్రతి బ్లాక్ లోను ఒక విఆర్ఓ ఉండాలన్నారు. వీఐపీలకు భోజనం ఏర్పాటు, కార్యక్రమానికి హాజరయ్యే అధికారులకు, పోలీసులకు, గ్రామస్తులకు భోజనం ఏర్పాట్లు చేయాలని సూచించారు. హెలిప్యాడ్ లో రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రత్యేక గది, సీఎం కార్యదర్శికి ఒక గది ఏర్పాటు చేయాలని, అక్కడ స్నాక్స్, నీళ్లు, అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. మెనూ చక్కగా ఉండాలని, అందరికీ మంచి భోజనం అందజేయాలన్నారు. బంగారు కుంటుంభంకు సంబంధించిన లబ్ధిదారుల గుర్తింపును పూర్తి చేయాలని, వారికి జీరో పావర్టీ పి4 బంగారు కుంటుంభం గురించి అవగాహన కల్పించాలని, ఈ విషయమై ప్రత్యేక దృష్టి పెట్టాలని సర్పంచ్, ఎంపీడీవోను ఆదేశించారు. హెచ్ఎన్ఎస్ఎస్ ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులను కూడా గుర్తించాలన్నారు. వాహనాల పార్కింగ్ కు సంబంధించి అన్ని ఏర్పాట్లు జాగ్రత్తగా చేపట్టాలన్నారు.అనంతరం ఛాయాపురం గ్రామంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ పర్యటించి, జీరో పావర్టీ పి4 బంగారు కుంటుంభంకు సంబంధించి లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి వివరాలు ఆరా తీశారు. గ్రామంలోని మహేశ్వరి, కె.బాలు, బోయ రాఘవ, టి.రంగనాయకులు ఇళ్ల వద్దకు వెళ్లి వారి కుటుంబ సభ్యులు, ఆదాయ వనరులు, వృత్తి, భూమి, ఎలాంటి లబ్ధి పొందారు, ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయం కావాలని కోరుకుంటున్నారు, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో బంగారు కుంటుంభంకు సంబంధించి లబ్ధిదారుల గుర్తింపు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, డిఆర్ఓ ఏ.మాలోల, జడ్పీ సీఈవో రామచంద్రారెడ్డి, డిపిఓ నాగరాజు నాయుడు, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, డిఎల్డివోలు లలితబాయి, విజయలక్ష్మి, డిఆర్డిఏ పిడి మరియు సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, మార్కెటింగ్ ఏడి సత్యనారాయణ చౌదరి, పిఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, డ్వామా పిడి సలీమ్ భాష, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పియం సూర్య ఘర్ పథకానికి జిల్లా లక్ష్యం 65000 దరఖాస్తులు స్వీకరించాలి

## జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



పుట్టపర్తి, (కదిలించే వార్త) మే 07: పియం సూర్య ఘర్ పథకానికి జిల్లా లక్ష్యం 65000 దరఖాస్తులు స్వీకరించాలని లక్ష్యం గా ప్రణాళికలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లో మినీ కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా పంచాయతీ, ఉపాధి పనులు, పీఎం సూర్య ఘూర్ వివిధ పథకాల అమలు తీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పియం సూర్య ఘర్ పథకంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు ఎస్సి,ఎస్టి లబ్దిదారులకు కేంద్ర ప్రభుత్వం 60వేల రూ.లు, రాష్ట్ర ప్రభుత్వం 55 వేల రూ.లను సబ్సిడీగా అందించి నూరు శాతం ఉచితంగా అందిస్తుందని తెలిపారు.వారి అవసరాలకు వినియోగించు కోగా మిగిలిన విద్యుత్ ను గ్రిడ్ కు అందిస్తే యూనిట్ కు 2రూ.ల 90 పైసలు వంతున చెల్లించడం జరుగుతుందని పేర్కొన్నారు.ప్రస్తుతం ఎస్టి, ఎస్సిలకు 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, ఈపథకం అమలుతో వారికి మరింత ప్రయోజనం కలుగుతుందన్నారు.అదే బిసి వర్గాలకు అయితే 2కిలో వాట్ కు కేంద్రం 60 వేల రూ.లు, రాష్ట్ర ప్రభుత్వం 20 వేలు అందించనుండగా మరో 35 వేల రూ.లను లబ్దిదారులు బ్యాంకు ద్వారా రుణం పొంది 5ఏళ్ళ కాలపరిమితితో తిరిగి చెల్లించ వచ్చని అన్నారు. ఇళ్ల కప్పులపై సోలార్ ప్యానల్ ను ఏర్పాటు చేయడానికి 40% వరకు ప్రభుత్వం రాయితీస్తుందని తెలిపారు ఎమ్మెల్యేలు, ఆర్డిఓలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, డిఇఇలు, తహశీల్దార్లు, ఎపిఎం, ఎంఇపిఎంఎ మరియు బ్యాంకర్లతో సమన్వయం చేసుకోవాలని ఆధ్వర్యంలో కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. జిల్లాస్థాయి, నియోజకవర్గ స్థాయిలో సమావేశంలో నిర్వహించుకోవాలని తెలిపారు.పరిశ్రమలు, మరియు , భూసేకరణ ప్రాజెక్టులు అధిక ప్రాధాన్యత గల కార్యకలాపాలు. ఫైళ్లలో ఏ దశలోనూ ఆలస్యం ఉండరాదని తెలిపారు ఆధ్వర్యంలో పశువుల తొట్టిలు, ఫారం పాండ్స్, పశువుల షెడ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీడీసీఎల్ ఎస్సీ ఈ సంపత్ కుమార్, సోలార్ అధికారి వివేక్, డిపిఓ సమత, పిడి విజయేంద్రప్రసాద్, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ సుధాకర్ రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్, కి ప్రతిష్ఠాత్మక రెడ్ క్రాస్ గోల్డ్ మెడల్ ప్రదానం

అనంతపురం (కదిలించే వార్త) మే 07: అనంతపురం జిల్లా కలెక్టర్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అనంతపురం జిల్లా శాఖ అధ్యక్షులు డాక్టర్ వి. వినోద్ కుమార్, సమర్థవంతమైన నాయకత్వంలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టబడ్డాయి. వీటిలో ఓల్డ్ టౌన్‌లో వాటర్ ప్లాంట్ స్థాపన, 25 కిలోవాట్ల సోలార్ పవర్ సిస్టమ్ ఏర్పాటు, అఫెరిసిస్ మెషిన్ సమకూర్చడం, ప్లేట్‌లెట్ అజిటేటర్స్ స్థాపన, ఆటో ఇమ్యూనోఅస్సే అనలైజర్ ప్రవేశపెట్టడం, మరియు కుల్లాయప్ప ఐ రిట్రీవల్ సెంటర్ ఏర్పాటు వంటి కీలకమైన సేవలు ఉన్నాయి. అంతేకాకుండా, 91 రక్తదాన శిబిరాల ద్వారా 5,872 యూనిట్ల రక్తం సేకరించడం, వాటిని 9,479 మంది ప్రాణాపాయంలో వున్నవారికి సరైన సమయంలో అంధ చేయడం, మరియు జిల్లా రక్త కేంద్రానికి 9001:2015 ధృవీకరణ పొందడం వంటి విజయాలు సాధించారు మరియు జూనియర్/యూత్ రెడ్ క్రాస్ కార్యక్రమాల్లో 5,621 మంది విద్యార్థుల చేరికతో సమాజ సేవలో అనంతపురం జిల్లా కొత్త ఒరవడిని సృష్టించింది. ఈ అసాధారణ సాధనలకు గుర్తింపుగా, డాక్టర్ వి. వినోద్ కుమార్ గారికి ప్రతిష్ఠాత్మక రెడ్ క్రాస్ గోల్డ్ మెడల్ ప్రదానం చేయనున్నారు. ఈ అవార్డును గౌరవనీయ గవర్నర్ మరియు రాష్ట్ర రెడ్ క్రాస్ అధ్యక్షులు శ్రీ అబ్దుల్ నజీర్ గారి చేతుల మీదుగా తేదీ 08.05.2025 న రాజ్‌భవన్‌లోని దర్బార్ హాల్‌లో జరిగే అంతర్జాతీయ రెడ్ క్రాస్ దినోత్సవ కార్యక్రమంలో అందుకోవాలని రాజ్‌భవన్ నుండి ఆహ్వానం అందింది. ఈ గౌరవప్రదమైన సందర్భంలో, జిల్లా ఆరోగ్య సంరక్షణ మరియు సామాజిక సంక్షేమంలో డాక్టర్ వినోద్ కుమార్ గారి అసమాన నాయకత్వం మరియు అంకితభావాన్ని అనంతపురం జిల్లా శాఖ హృదయపూర్వకంగా కొనియాడుతుంది. మొత్తం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము లో 2023-24మరియు 2024-25సంవత్సరములకు గాను కేవలం 9 మంది కలెక్టర్లు ఈ అవార్డుకు ఎంపిక కాగా అందులో రాయల సీమ జిల్లాల నుంచి కేవలం అనంతపురము జిల్లాకు ఈ అవార్డు రావటం జిల్లా కలెక్టరు గారి నిబద్ధతకు సేవ నిరతతికి నిదర్శమని ఈ విజయం జిల్లా ప్రజలందరికీ గర్వకారణం మరియు సమాజ సేవలో మరిన్ని ఉన్నత లక్ష్యాలను సాధించడానికి ప్రేరణనిస్తుంది.

# చమన్ సాబ్ 7 వ వర్ధంతి



రామగిరి (కదిలించే వార్త) మే 07: రామగిరి మండలం ఆర్ కొత్తపల్లి లో ఘనంగా జరిగింది ,కార్యక్రమానికి ధర్మవరం టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ చమన్ సాబ్ కుమారుడు టీడీపీ యువనాయకుడు డాక్టర్ ఉమర్ ముక్తార్ ,చమన్ సాబ్ సతీమణి రామగిరి మాజీ ఎంపీపీ రమీజా బేగం కుటుంబ సభ్యులు కార్యకర్తలు అభిమానులు భారీ గా హాజరై నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఉమర్ మాట్లాడుతూ నాన్న ని నేను చూస్తూ పెరగలేదు ఆయన గురించి చెప్పేది వింటూ పెరిగాను ఆయనకి చెడ్డపేరు తీసుకురాకుండా ఆయన ఆశయ సాధంకోసం కృషి చేస్తాం డాక్టర్ గా ఉంటూ అలాగే టీడీపీ పార్టీ కి కార్యకర్తలికి అండగా ఉంటూ ఆయన చేసిన సేవ కార్యక్రమాలను ముందుకి తీసుకెళ్తూ ప్రతి ఒక్కరికి అండగా ఉంటా అని తెలియజేశారు.పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ చమన్ సాబ్ మా నాన్న కంటే అలాగే ఉమర్ తో కంటే కూడా మాతోనే ఎక్కువ సమయం గడపడం ఎంత అదృష్టంగా భావిస్తున్నా అన్నారు చమన్ సాబ్ లేని లోటు ఉమర్ తీరుస్తున్నాడు అన్నారు ఎప్పటికి ఉమర్ వెంటే ఉంటాం చమన్ సాబ్ ఆశయాలు కొనసాగిస్తాం అని తెలిపారు.



# రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్



అనంతపురం (కదిలించే వార్త) మే 07: ఈనెల 9 వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వజ్రకరూరు మండలం చాయాపురం గ్రామంలో పర్యటించనున్నారు ఈనేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ఆయన పర్యటించే ప్రదేశాలైన హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులు, గ్రామ సభ, హెలిప్యాడ్ ల వద్ద పటిష్ట బందోబస్తు చేపట్టేలా ఎస్పీ ఆదేశించారు.

# శ్రీమద్ వాసవీ జయంతి ఉత్సవాలు



అనంతపురం (కదిలించే వార్త) మే 07: శ్రీమద్ వాసవీ జయంతి ఉత్సవాలలో భాగంగా స్థానిక వైశ్యా హాస్టల్ నుండి గుల్జార్ పేట నందు గల అమ్మవారిశాల వరకు నిర్వహించిన వేడుకల ఊరేగింపులో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పాల్గొన్నారు.



తదనంతరం ఆర్య వైశ్య మహిళా సంఘం వారు జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ ని సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురము ఆర్య వైశ్య సంఘ అధ్యక్షులు శ్రీ మచ్చా నరసింహులు కార్యదర్శి శ్రీ టంగుటూరి నాగభూషణం ఆర్.సి.వి.యస్ ట్రస్ట్ అధ్యక్షులు శ్రీ పొలమడ రమేష్ ఆర్.సి.వి.యస్ హాస్టల్ అధ్యక్షులు శ్రీ మేడా రామనాథ్ శ్రీ క్రిష్టం రఘు మరియు ఆర్యవైశ్య కుల పెద్దలు మరియు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# వాస్తవాలను చెక్ చేసుకోకుండా సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ /పోస్టులు పెట్టి ఇబ్బందులు తెచ్చుకోవద్దు

## జిల్లా ఎస్పీ జగదీష్



అనంతపురం(కదిలించే వార్త) మే 07: అలజడులు, విద్వేషపూరితమైన మెసేజ్లను ఆడియో, వీడియోలను షేర్ చేస్తే చట్ట ప్రకారంగా కఠిన చర్యలు తప్పవు ఫెహల్గాం ఉగ్రదాడి, అనంతర పరిణామాల నేపథ్యంలో.విద్వేషపూరితమైన సమాచారాన్ని సామాజిక మాధ్యమాల వేదికగా షేర్ చేసినా, పోస్ట్ చేసినా. ఆడియో, వీడియో మెసేజ్ ల రూపంలో గ్రూపుల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యవహరిస్తే కఠినంగా వ్యవహరిస్తాం ఏదైనా మెసేజ్ ఫార్వర్డ్ చేసేముందు అది వాస్తవమైనదా కాదా నిర్ధారణ చేసుకున్న తర్వాతే సోషల్ మీడియాలో షేర్ చేయాలి. అలా కాకుండా ఫేక్ న్యూస్/మెసేజీలు, రెచ్చగొట్టే/కించపరిచే వ్యాఖ్యలు, తదితర మెసేజీలు ఫార్వర్డ్ చేస్తే గ్రూప్ అడ్మిన్లే బాధ్యత వహించాల్సి ఉంటుంది. ప్రతి సామాజిక మాధ్యమాల గ్రూపులను ఎప్పటికప్పుడు సోషల్ మీడియా పోలీసులు, సైబర్ సెల్ పోలీసులతో నిఘా ఉంచామని.తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయొద్దని కోరారు.

# మన్యం వీరుడు అల్లూరి గారి పోరాటం తరతరాలకు స్ఫూర్తిదాయకం

జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్

ఆదేశాలతో ఘనంగా శ్రీ అల్లూరి సీతారామరాజు వర్ధంతి వేడుకలు

జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన పోలీసులు



అనంతపురం(కదిలించే వార్త) మే 07: స్వాతంత్ర్య సమరయోధుడు, విప్లవ వీరుడు, అగ్గి పిడుగు అల్లూరి సీతారామరాజు గారి 101 వ వర్ధంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏ.ఆర్ డీఎస్పీ మాట్లాడుతూ బ్రిటిష్ వారి గుండెల్లో సింహస్వప్నంగా నిలిచిన విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు గారి పోరాటపటిమను కొనియాడారు. బ్రిటిష్ వారి నిరంకుశ చర్యలు వలన ప్రజలు ఎదుర్కొంటున్న దీనస్థితిగతులను పరిశీలించి ప్రజలను చైతన్య పరిచి విప్లవానికి నాంది పలికాడన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడి 27 ఏళ్ల వయసు లోనే ప్రాణ త్యాగం చేసిన విప్లవ జ్యోతి అని, ఆయన జరిపిన సాయుధ పోరాటం స్వతంత్ర చరిత్రలో ఒక ప్రత్యేక అధ్యాయమన్నారు. ఆయన దేశభక్తి స్ఫూర్తి, భారతీయ జాతీయవాదం జ్వాలలను రేకెత్తించిందని, దేశంలో బ్రిటిష్ పాలకుల దోపిడీ, దురాగతాలు, దమనకాండలకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేపట్టేందుకు అనేకమందిని ప్రేరేపించిందని గుర్తుచేశారు. సీతారామరాజు సాగించిన సాయుధ పోరాటం తెలుగు జాతి చరిత్రలో గొప్ప ఘట్టంగా చిరస్థాయిగా నిలిచి ఉంటుందని, తెలుగు జాతి తెగువకు నిలువెత్తు నిదర్శనమని, ఆయన త్యాగశీలిని, పోరాటపటిమను స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత సమాజాభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు కార్యాలయం ఏ.ఒ రవిరాంనాయక్, ఆర్ ఐ పవన్ కుమార్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, ఆర్ ఎస్ ఐ జాఫర్, గాండ్ల హరినాథ్ , లక్ష్మీనారాయణ, ఆర్ ఎస్ ఐ మగ్బూల్, ఏఆర్ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ పర్యటన/కార్యక్రమ వివరాలు:



అనంతపురం (కదిలించే వార్త) మే 07: 1) పంచాయితీ రాజ్ వ్యవస్థలో పరిపాలనాధికారులుగా మరియు విస్తరణాధికారులుగా పనిచేస్తూ యం.పి.డి.ఓ లుగా పదోన్నతులు పొందిన పదిహేను (అనంతపురము జిల్లా-5, శ్రీ సత్య సాయి జిల్లా-10, మొత్తం-15) మంది అధికారులకు, ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ , కార్యాలయంలోని వారి చాంబర్ నందు స్థల నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ పదోన్నతులు పొందిన ఉద్యోగులకు అభినందను తెలియజేసి, వారు మరింత భాద్యతగా విధులు నిర్వర్తించాలని వ్యవస్థకు మంచిపేరు తీసుకురావాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి శ్రీ వెంకట సుబ్బయ్య , ఎస్టాబ్లిష్మెంట్ సిబ్బంది మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రాణంపోసే నిర్ణయం




అనునిత్యం నెత్తుటి చరిత్ర రచిస్తున్న రహదారులపై దుర్మరణాలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక మంచి ప్రయత్నం చేసింది. సోమవారం విడుదలైన ఒక నోటిఫికేషన్ ప్రకారం ఇకపై రోడ్డు ప్రమాదాల్లో చిక్కుకున్నవారికి ఆస్పత్రుల్లో నగదురహిత చికిత్స వెనువెంటనే అందుతుంది. ప్రమాద బాధితులకు లక్షన్నర రూపాయల వరకూ చికిత్స సదుపాయం లభించటంతోపాటు వారం రోజుల వరకూ వైద్య సేవలు పొందే వెసులుబాటునిచ్చారు. దేశంలో ఏ రోడ్డుపై ప్రమాదం జరిగినా ఈ పథకం వర్తిస్తుందని నోటిఫికేషన్ చెబుతోంది. ప్రధాని నరేంద్ర మోదీ ఏడాది పాలన పూర్తి చేసుకున్నాక 2015 జూలైలో 'మన్ కీ బాత్' కార్యక్రమంలో రోడ్డు ప్రమాదాలను ప్రస్తావించారు. బాధితులకు చికిత్స చేయటంలో ఆస్పత్రులు వెనుకంజ వేయకుండా నగదురహిత వైద్యానికి వీలుకల్పిస్తామని ఆ సందర్భంలోనే చెప్పారు. అది ఇన్నాళ్లకు సాకారమైంది. ప్రమాదాల నియంత్రణకు కేంద్రం అనేక చర్యలు తీసుకుంటూనేవుంది. కానీ పెద్దగా ఫలితాన్నిస్తున్న జాడ కనబడదు. ఏటా వెల్లడయ్యే గణాంకాలే ఇందుకు సాక్ష్యం. కేంద్ర ఉపరితల రవాణా, జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ మొన్న పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో మాట్లాడుతూ ఏటా మన రహ దారులపై దాదాపు 4,80,000 ప్రమాదాలు సంభవిస్తున్నాయని, 1,78,000 మంది ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పినప్పుడు అందరూ దిగ్భ్రాంతి చెందారు. ఈ ప్రమాద మృతుల్లో 60 శాతం మంది 18%-%34 యేళ్ల మధ్య వయస్కులేనని ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా తన మంత్రిత్వశాఖ నిస్సహాయతను కూడా వివరించారు. 2024 ఆఖరుకల్లా రోడ్డు ప్రమాదాలు, మరణాల సంఖ్య 50 శాతం మేరకు తగ్గించాలని నిర్ణయించుకున్నా ఏమాత్రం సాధ్యపడలేదని, పైపెచ్చు అవి మరింత పెరిగాయని ఆయన ఒప్పుకున్నారు. ప్రమాదాల నివారణ మాట అటుంచి బాధితులకు సకాలంలో వైద్యసాయం అందితే చాలామందిని మృత్యుముఖం నుంచి బయటకు తీసుకురావొచ్చని నిపుణులు ఎప్పటినుంచో చెబుతున్నారు. ఎక్కడో మారుమూల ప్రాంతాల్లో ప్రమాదాలు సంభవిస్తే చికిత్స ఆలస్యం కావటాన్ని అర్థం చేసుకోవచ్చు. కానీ డబ్బు విదిలిస్తే తప్ప చికిత్సకు ముందుకురాని ఆస్ప త్రుల కారణంగా అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఇది గమనించే ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ఆరోగ్యశ్రీ పథకంలో క్షతగాత్రులకు తక్షణ వైద్యసాయం అందే వెసులుబాటు కల్పించారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక అదికాస్తా అటకెక్కింది. ప్రపంచంలో రోడ్డు ప్రమాదాల బెడదపై నాలుగేళ్లక్రితం ఐక్యరాజ్యసమితి దృష్టి సారించింది. 2021%-%30 మధ్య ఈ ఉదంతాల్లో మరణాల సంఖ్యను 50 శాతం తగ్గించాలని లక్ష్యనిర్దేశం చేసింది. ఆ మాటెలా వున్నా కేవలం పెను వేగంతో వెళ్లే వాహనాల వల్లనే ప్రమాదాలు చోటుచేసుకుంటా యన్నది నిజం కాదు. మొన్న మార్చిలో జరిగిన సదస్సులో కేంద్రమంత్రి గడ్కరీయే ఈ విషయాన్ని అంగీకరించారు. ఇరుకురోడ్డని, మలుపు వున్నదని, వేగం తగ్గించాలని సూచించే బోర్డులూ, మార్కింగ్‌లూ అవసరమైనచోట్ల లేకపోవటం దగ్గర్నుంచి నిర్మాణపరంగా వుండే లోపాల వరకూ అనేకానేక మైనవి ప్రమాదాలకు దారితీస్తున్నాయి. సివిల్ ఇంజనీర్లు మొదలుకొని కన్సల్టెంట్లు, కాంట్రాక్టర్ల వరకూ ఎవరికీ దీనిపై జవాబుదారీతనం లేదు. సవివర ప్రణాళికా నివేదిక (డీపీఆర్)లు నాసిరకంగా వున్నా అడిగేవారు లేరు. ఆధునిక సాంకేతికతలు అందుబాటులోకి రావటం వల్ల లోపాలను ముందు గానే సులభంగా పసిగట్టడం సాధ్యమవుతోంది. వాటిని అనుసరిద్దామన్న ఆలోచన కూడా రాదు. అతి తక్కువ ప్రమాదాలు జరుగుతున్న ఆస్ట్రియా, స్విట్జర్లాండ్, స్పెయిన్ దేశాల్లో ఎలాంటి విధానాలు అనుసరిస్తున్నారో గమనించి, వాటిని అమల్లోకి తెచ్చినా ఎంతో ప్రయోజనం కలుగుతుంది. అసలు మన రోడ్ల నాణ్యతకూ, అమ్మే వాహనాలకూ సంబంధమే లేకుండా పోయింది. అమ్మ కాలు పెంచుకోవటం కోసం అనేక రకాల పథకాలు ప్రవేశపెట్టి, బ్యాంకు లోన్ల సదుపాయం కల్పించి జనంలో వ్యామోహాన్ని పెంచటం రివాజైంది. ద్విచక్ర వాహనాలు సైతం వాయు వేగంతో పోయేలా డిజైన్ చేస్తుంటే...అవి నిండా ఇరవయ్యేళ్లు లేనివారి చేతికొస్తుంటే ప్రమాదాలు జరగటంలో వింతేముంది? రోడ్డు ప్రమాదాల విషయంలో సర్వోన్నత న్యాయస్థానం చొరవ తీసుకుని అప్పటి సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కెఎస్ రాధాకృష్ణన్ నేతృత్వంలో ముగ్గురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేసింది. కేరళ, యూపీ, నాగాలాండ్ మినహా మరే రాష్ట్రమూ రహదారి భద్రతకు సంబంధించిన విధానమే రూపొందించుకోలేదని ఆ కమిటీ నివేదిక ఎత్తిచూపింది. డ్రైవింగ్ లైసె న్సుల జారీలో, భద్రతా నిబంధనల అమలులో ప్రభుత్వాలు అలసత్వాన్ని చూపుతున్నాయని చెప్పింది. ఇప్పటికైనా అన్ని రాష్ట్రాలూ ఈ లోపాలన్నిటినీ సరిదిద్దుకున్నాయో లేదో సందేహమే! తొలి గంటలో చికిత్స ప్రారంభిస్తే గాయపడినవారిలో కనీసం 50 శాతంమందికి ప్రాణాపాయం తప్పుతుందని వైద్య నిపుణులంటున్న మాట. గతంలో అయితే అసలు ప్రమాదంలో చిక్కుకున్న వారిని ఆస్పత్రికి తరలించటానికి ఎవరూ ముందుకొచ్చేవారు కాదు. పోలీసులు తమనే అనుమాని తులుగా చూస్తారని, కోర్టుల చుట్టూ తిరగాల్సివస్తుందని చాలామంది భయపడేవారు. ఇందుకు సంబంధించిన నిబంధనలు మార్చాక ఈ విషయంలో చాలా మార్పువచ్చింది. నగదు రహిత చికిత్స అందించటానికి వీలుకల్పించే చర్య ప్రశంసనీయమైనది. కానీ అంతకన్నా ముందు ప్రమాదా లకు దారితీస్తున్న పరిస్థితుల్ని చక్కదిద్దటానికి ప్రయత్నించాలి. అన్ని స్థాయుల్లో జవాబుదారీతనం నిర్ణయించాలి. అప్పుడుగానీ ప్రమాదాల నియంత్రణ సాధ్యంకాదు.

# అచ్చం ట్రంప్ విధానాలనే



అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ గమనించుకుంటున్నారో లేదో గానీ ప్రపంచంలో ఎక్కడ ఎన్ని కలు జరిగినా ఆయన చర్చనీయాంశం అవుతున్నారు. గెలుపోటముల్ని ప్రభావితం చేస్తున్నారు. ఇటీవల కెనడా ఎన్నికల్లో ట్రంప్ పట్ల మెతకగా వ్యవహరించిన కన్సర్వేటివ్‌లు ఓటమిపాలై, ఊహించని రీతిలో అధికార లిబరల్ పార్టీ గెలుపొందింది. ఇప్పుడు ఆస్ట్రేలియాలోనూ అదే జరిగింది. అనుకరిస్తూ ఆస్ట్రేలియా ఎన్నికల్లో తిరుగులేని గెలుపు సాధించాలనుకున్న విపక్ష కన్సర్వేటివ్ పార్టీ అపజయాన్ని మూటకట్టుకోవటమే కాదు... ఆ పార్టీ గెలిస్తే ప్రధాని అవుతారనుకున్న నాయకుడు పీటర్ డటన్ సైతం ఓటమి పాలయ్యారు. 2004 తర్వాత వరసగా రెండోసారి కూడా అధికారం నిలబెట్టుకున్న పార్టీగా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్ నేతృత్వంలోని లేబర్ పార్టీ చరిత్ర సృష్టించింది. ఇక సింగపూర్‌లో ఎప్పటిలా పద్నాలుగోసారి సైతం అధికార పీపుల్స్ యాక్షన్ పార్టీ (పీఏపీ) తిరిగి అధికారంలోకి రావటం వింతేమీ కాదుగానీ... ఆ పార్టీ నేత, ప్రధాని లారెన్స్ వాంగ్ ప్రచారసభల్లో ట్రంప్‌పై రణభేరి మోగించారు. అమెరికా విధించిన సుంకా లకు ప్రతీకార సుంకాలుంటాయని ప్రకటించారు. అసలు అమెరికాకు సింగపూర్ నుంచి ఎగుమతులు చేసేదే లేదని స్పష్టం చేశారు. 97 స్థానాలున్న సభలో ఆ పార్టీ 87 స్థానాలు గెల్చుకోవటం గతంలో కూడా జరిగినా ఈసారి వోటు శాతాన్ని సైతం 66.57కి పెంచుకుని చరిత్ర సృష్టించింది. ఇక రుమేనియాలో మాత్రం ట్రంప్‌ను తలకెత్తుకున్న తీవ్ర మితవాదపక్షం అలయెన్స్ ఫర్ ది యూనిటీ ఆఫ్ రుమేనియన్స్ (ఏయూఆర్) నాయకుడు జార్జి సైమన్ తొలి రౌండ్‌లో గెలుపొందారు. ఈ నెల 18న జరగబోయే రెండో రౌండ్ ఎన్నికల్లో సైతం ఆయనదే విజయమన్న అంచనాలున్నాయి. వచ్చే సెప్టెంబర్‌లో ఎన్నికలు జరగబోయే నార్వేలో కూడా ట్రంప్ ప్రభావం కనబడుతోంది. అక్కడి అధి కార లేబర్ పార్టీకి ఓటమి తప్పదని జనవరిలో వివిధ సర్వేలు ప్రకటించగా, ఆ మరుసటి నెలకల్లా అంతా మారిపోయింది. ఇప్పుడు లేబర్ పార్టీయే గెలుపుగుర్రంగా కనబడుతోంది. కరోనా దాపురించినప్పటి నుంచీ ఆస్ట్రేలియా ఎదుర్కొంటున్న సమస్యలు అన్నీ ఇన్నీ కాదు. ముఖ్యంగా మూడేళ్లుగా ఆ దేశంలో ఉత్పాదకత తీవ్రంగా దెబ్బతింది. ద్రవ్యోల్బణం పెరిగింది. దాన్ని తగ్గించటానికి ఆస్ట్రేలియా రిజర్వ్‌బ్యాంక్ 13 సార్లు వడ్డీరేట్లు పెంచింది. ఫలితం లేకపోగా అధిక ధరల కారణంగా కొనుగోళ్లు ఆగిపోయి గృహనిర్మాణ రంగం పడకేసింది. వీటన్నిటి వల్ల జీవన ప్రమాణాలు పడిపోయాయి. ఇవన్నీ చూసి తదుపరి ఎన్నికల్లో తమదే విజయమని కన్సర్వే టివ్ పార్టీ కలలుగంది. అమెరికాలో ట్రంప్‌కు పెరుగుతున్న మద్దతు చూసి అదే తరహా ప్రకటనలు చేసి ఆ పార్టీ నాయకుడు డటన్ మొదట్లో వోటర్ల మెప్పు పొందినమాట వాస్తవం. ప్రభుత్వ రంగంలో 40,000 ఉద్యోగాలు రద్దుచేస్తామని, వలసల విషయంలో కఠినంగా వుంటామని, ఉదార వాద విధానాలైన భిన్నత్వం, అందరినీ కలుపుకొనిపోవటం వగైరాలకు కాలం చెల్లిందని ఆయన పదే పదే ప్రకటించారు. ఆస్ట్రేలియా మొదటి నుంచీ అమెరికా మిత్ర దేశమే. అయినా ట్రంప్ ఏమాత్రం కనికరించలేదు. అందరితోపాటు ఆస్ట్రేలియాపైనా భారీయెత్తున సుంకాలు పెంచుతా మని ప్రకటించారు. ఇవింకా అమల్లోకి రాకపోయినా అమెరికా%-%చైనా వాణిజ్య యుద్ధం కారణంగా అసలే అంతంతమాత్రంగా వున్న ఆర్థిక వ్యవస్థ మరింత అనిశ్చితిలోకి పోయింది. ఈ దశలో డటన్ తనకు ట్రంప్‌తో వున్న వ్యక్తిగత సాన్నిహిత్యం వల్ల ఆస్ట్రేలియా ఆర్థిక వ్యవస్థను సునాయాసంగా గట్టెక్కిస్తానని హామీ ఇచ్చారు. కానీ ట్రంప్ దూకుడు కారణంగా స్టాక్ మార్కెట్లన్నీ బోల్తా కొట్టడంతో డటన్‌కు దిక్కుతోచలేదు. దాంతో ట్రంప్ ప్రస్తావన మానుకున్నారు. కానీ అప్పటికే జరగా ల్సిన నష్టం జరిగిపోయింది. జనం లేబర్ పార్టీకే వోటేయాలన్న నిర్ణయానికొచ్చారు. సింగపూర్ సైతం ఆర్థిక అస్థిరతలో కొట్టుమిట్టాడుతోంది. అసలే వాణిజ్యం దెబ్బతిని వుండగా ట్రంప్ అధిక సుంకాల ప్రకటన మరింత దెబ్బ తీసింది. ఆస్ట్రేలియా మాదిరే ఆ దేశంలోనూ పౌరులకు సొంతిళ్లు సమకూర్చుకోవటం సమస్యగా మారింది. పెరిగిన ద్రవ్యోల్బణం, ఆర్థికమాంద్యం, ఉద్యో గాలు కోల్పోతామన్న భయాందోళనలు ప్రజల్ని వణికిస్తున్నాయి. ఈ ఏడాది తొలి త్రైమాసికంలో అంచనాల కన్నా జీడీపీ చాలా తగ్గి 3.8 శాతానికొచ్చింది. వచ్చే త్రైమాసికంలో అది 2 శాతం మించక పోవచ్చు. ట్రంప్ సుంకాల బెదిరింపు సరేసరి. అందుకే ఈ అనిశ్చితిలో పాలకపక్షాన్నే మరోసారి గెలిపించటం ఉత్తమమన్న నిర్ణయానికొచ్చారు. కనుకనే పీఏపీ వోట్ల శాతం 61.2 నుంచి 65.67కి పెరి గింది. సింగపూర్ ఎన్నికల్ని విదేశీ మదుపుదార్లు, అంతర్జాతీయ మీడియా, వివిధ దేశాల ప్రభుత్వాలు శ్రద్ధగా గమనించాయి. ఈ అయిదేళ్లూ సింగపూర్ ఎదుర్కొన్న సమస్యలు అలాంటివి మరి. ఏతావతా ఇప్పటికి ఒక్క రుమేనియా మినహాయించి ట్రంప్‌ను చూసి వాతలు పెట్టుకుంటున్న నాయకులంతా ఊహించని ఓటమితో ఖంగుతింటున్నారు. నిరుడంతా మితవాద పక్షాలు ఎక్కడి కక్కడ విజయం సాధించగా, ప్రస్తుతం ఆ పక్షాలకు ఎదురుగాలి వీస్తోంది. అయితే గెలిచిన పక్షాలు చుట్టుముడుతున్న ఆర్థిక సంక్షోభాలకు ఎదురీదటం, జనం మెప్పు పొందటం అంత సులభమేమీ కాదు. ప్రపంచంతోపాటే మనమూ అని ఈ సంక్షోభాల్ని సరిపెట్టుకునే పరిస్థితుల్లో వారు లేరు. కనుక సమస్యలకు దీటైన పరిష్కారాలు కనుగొనటానికి గద్దెనెక్కిన నాయకులు ప్రయత్నించాల్సి వుంది. వారి మాటెలావున్నా ప్రపంచమంతటా తన కారణంగా మితవాద పక్షాలు బోల్తా కొట్టడాన్ని చూసైనా ట్రంప్ తన విధానాలను మార్చుకుంటారా, లేదా అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న.

# త్రివిధ సాయుధ దళాల సేవలు ప్రశంసనీయం




అనంతపురం, (కదిలించే వార్త) మే 07: త్రివిధ సాయుధ దళాల పతాక దినోత్సవ (07.12.2024) సందర్భముగా వివిధ సంస్థలు, పాఠశాలలు మరియు కళాశాలల నుండి సేకరించిన హుండీ బాక్స్ లను జిల్లా కలెక్టర్ నియమించిన కమిటీ సమక్షములో 75 హుండీ బాక్స్ లను ఈ రోజు 07.05.2025 న జిల్లా సైనిక్ సంక్షేమ కార్యాలయములో లెక్కించడం జరిగింది. హుండీ బాక్స్ ల మొత్తం 109710 /- ను త్రివిధ సాయుధ దళాల పతాక అక్కౌంట్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 62076956433 లో జమ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక్ సంక్షేమ అధికారి పి.తిమ్మప్ప, కమిటీ సభ్యులు సి.మాదవ కృష్ణయ్య డిప్యూటీ తహశీల్దార్, నాయక్, సుబేదార్ ప్రకాష్ సాహి, ఎన్‌సిసి ఆఫీసు మరియు మాజీ సైనికులు పెంచలయ్య, హుస్సైన్, కృష్ణ, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు

# ఉమామహేశ్వర నాయుడు ను మర్యాదపూర్వకంగా కలిసిన పలువురు నాయకులు,కార్యకర్తలు..



కళ్యాణదుర్గం (కదిలించే వార్త) మే 07: అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం కంబదూరు మండలం రాళ్లపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కళ్యాణదుర్గం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాదినేని ఉమామహేశ్వర నాయుడు ను ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని అనంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం దిశగా పని చేద్దామని తిరిగి మరల వై.యస్. జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి చేసుకుందామని తెలియజేశారు.

## హార్దిక్ పాండ్యా ఆ తప్పే

# ముంబై కొంపముంచిందా..




ముంబై ఇండియన్స్ విజయాల పరంపరకు గుజరాత్ టైటాన్స్ ఎట్టకేలకు బ్రేక్ వేసింది. వరుసగా 6 మ్యాచ్‌లు గెలిచిన తర్వాత, ముంబై ఇండియన్స్ వాంఖడేలో గుజరాత్ టైటాన్స్‌ను సవాలు చేసింది. ఉత్కంఠభరితమైన ఈ మ్యాచ్‌లో 3 వికెట్ల తేడాతో ఓటమిని ఎదుర్కొంది. మంగళవారం జరిగిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో భాగంగా 56వ మ్యాచ్‌లో గుజరాత్ కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. దీంతో ముంబై ఇండియన్స్ ఇన్నింగ్స్‌ను 20 ఓవర్లలో కేవలం 155 పరుగులకే పరిమితం చేశాడు. వర్ష ప్రభావితంతో చివరి వరకు హెచ్చు తగ్గులు ఉన్నాయి. అయితే, చివరికి వర్షం కారణంగా ఓవర్లు కుదించారు. గుజరాత్ గెలవడానికి చివరి ఓవర్లో 15 పరుగులు అవసరం. చివరకు ఈ టార్గెట్ ఛేదించి గుజరాత్ విజయం సాధించింది.

### గిల్-బట్లర్ ఇన్నింగ్స్ కీలకం..

వాంఖడేలో ముంబై ఇండియన్స్‌తో జరిగిన 156 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో గుజరాత్ టైటాన్స్ ) కు మంచి ఆరంభం అవసరం. కానీ, ట్రెంట్ బౌల్ట్ తన మొదటి ఓవర్ రెండో బంతికే 5 పరుగుల వ్యక్తిగత స్కోరుతో ఫామ్‌లో ఉన్న బ్యాట్స్‌మన్ సాయి సుదర్శన్‌ను అవుట్ చేశాడు. ఆ తర్వాత, కెప్టెన్ శుభ్‌మాన్ గిల్, వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ జోస్ బట్లర్ కలిసి ఇన్నింగ్స్‌ను నడిపించారు. మొదటి వికెట్ 6 పరుగుల వద్ద పడిపోయిన తర్వాత, కెప్టెన్ గిల్, బట్లర్ ప్రారంభంలో తెలివిగా బ్యాటింగ్ చేయడం కనిపించింది. అయితే, గిల్-బట్లర్ జంట రెండో వికెట్‌కు 63 బంతుల్లో 72 పరుగుల అద్భుతమైన భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. కానీ బట్లర్ 27 బంతుల్లో 37 పరుగులు చేసిన తర్వాత అశ్విని కుమార్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. కానీ, కెప్టెన్ గిల్ ఒక చివరన నిలిచాడు. ఈ ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లో, కెప్టెన్ గిల్ 43 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడగా, షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్ 15 బంతుల్లో 28 పరుగులు చేశాడు. చివరికి జెరాల్డ్ కోట్జీ 6 బంతుల్లో 12 పరుగులు చేసి కి ఉత్కంఠభరితమైన విజయాన్ని అందించాడు.

### హార్దిక్ చేసిన ఒక తప్పు ఖరీదైనదిగా నిరూపితం..

ఈ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా చేసిన తప్పుకు మొత్తం జట్టు పరిణామాలు అనుభవించాల్సి వచ్చింది. నిజానికి, వర్షం కారణంగా దెబ్బతిన్న ఈ మ్యాచ్‌లో గుజరాత్ గెలవడానికి చివరి ఓవర్‌లో 15 పరుగులు అవసరం. కానీ, కెప్టెన్ హార్దిక్ స్లో ఓవర్ రేట్ కారణంగా, జట్టు చివరికి 30 గజాల సర్కిల్‌లో అదనపు ఫీల్డర్‌ను ఉంచాల్సి వచ్చింది. దాని కారణంగా జట్టు మ్యాచ్‌లో ఓడిపోయింది. అదే సమయంలో, హార్దిక్ చివరి బంతికి రనౌట్ అయ్యే గొప్ప అవకాశం కూడా వచ్చింది. కానీ, అతను బంతిని స్టంప్స్‌పై కొట్టడంలో విఫలమయ్యాడు. హార్దిక్ బంతిని స్టంప్స్‌పై కొట్టి ఉంటే, మ్యాచ్ సూపర్ ఓవర్‌కు వెళ్లి ఉండేది. ఆ తర్వాత ఫలితం ముంబైకి అనుకూలంగా ఉండేది

### ముంబై ఇండియన్స్ బ్యాట్స్‌మెన్స్ నిరాశ..

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో భాగంగా 56వ మ్యాచ్‌లో టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు వచ్చిన ముంబై ఇండియన్స్ (%వీ× జం +ు%), తమ ఓపెనర్ల నుంచి అద్భుతమైన ఆరంభాన్ని ఆశించింది. కానీ, మొదటి ఓవర్ రెండవ బంతికే, మహ్మద్ సిరాజ్ 2 పరుగుల వ్యక్తిగత స్కోరుతో ర్యాన్ రికెల్టన్ ఇన్నింగ్స్‌ను ముగించాడు. ఆ తర్వాత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ కూడా 8 బంతుల్లో 7 పరుగులు చేసి ఔటయ్యాడు. వరుసగా రెండు వికెట్లు కోల్పోయిన తర్వాత, ముంబైకి సూర్యకుమార్ యాదవ్, విల్ జాక్స్ కలిసి సాధించిన భారీ భాగస్వామ్యం చాలా అవసరం. వీరిద్దరూ మూడో వికెట్‌కు 43 బంతుల్లో 71 పరుగులు జోడించారు. ఒక దశలో, ఇద్దరు బ్యాట్స్‌మెన్ ముంబై (ని మ్యాచ్‌లో తిరిగి తీసుకువచ్చారు. కానీ, సూర్యకుమార్ యాదవ్ (35) అవుట్ అయిన తర్వాత, విల్ జాక్స్ (53) కూడా ఆ తర్వాతి ఓవర్‌లోనే ఔటయ్యాడు. వరుసగా రెండు వికెట్లు కోల్పోవడంతో ముంబై మిడిల్ ఆర్డర్ పూర్తిగా కుప్పకూలింది. 3 వికెట్లకు 97 పరుగులు చేసిన ముంబై ఒక దశలో 7 వికెట్లకు 123 పరుగులు చేసింది. కానీ, దీపక్ చాహర్, కార్బిన్ బాష్ ఎనిమిదో వికెట్‌కు 20 బంతుల్లో విలువైన 27 పరుగులు జోడించి ముంబైను 20 ఓవర్లలో 150 మార్కును దాటడంలో సహాయపడ్డారు. ఈ మ్యాచ్‌లో బాష్ 22 బంతుల్లో 27 పరుగులు జోడించాడు.




## ధోనీ ఆడుతున్నాడా..

# ఇరు జట్లలో కీలక ఆటగాళ్లు వీరే






ఇప్పటివరకు 11 మ్యాచ్‌లు ఆడిన కేకేఆర్ ఐదు విజయాలతో 11 పాయింట్లతో పాయింట్ల పట్టికలో ఆరో స్థానంలో ఉంది. ఇక, మూడు మ్యాచ్‌ల్లోనూ గెలిస్తే కేకేఆర్ ప్లే ఆఫ్స్‌కు చేరుకునే వీలుంది. ఈ నేపథ్యంలో ఈ రోజు కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌తో తలపడుతోంది. గతేడాది ఛాంపియన్ అయిన కోల్‌కతా నైట్ రైడర్స్ ప్రస్తుత సీజన్‌లో తడబడుతోంది. కేకేఆర్ ఈ సీజన్‌లో ప్లే ఆఫ్స్‌కు చేరే అవకాశాలు కేవలం 15 శాతం మాత్రమే ఉన్నాయి. ఇప్పటివరకు 11 మ్యాచ్‌లు ఆడిన కేకేఆర్ ఐదు విజయాలతో 11 పాయింట్లతో పాయింట్ల పట్టికలో ఆరో స్థానంలో ఉంది. ఇక, మిగిలిన మూడు మ్యాచ్‌ల్లోనూ కేకేఆర్ తప్పక గెలవాల్సిందే. అలా గెలిచినా ప్లే ఆఫ్స్‌కు చేరుతుందని కచ్చితంగా చెప్పలేం. ఈ నేపథ్యంలో ఈ రోజు కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌తో తలపడుతోంది ప్రస్తుతం రెండు జట్లు ఈడెన్ గార్డెన్స్‌లో సాధన చేస్తున్నాయి. ఈ ప్రాక్టీస్ సెషన్‌కు ధోనీ గైర్హాజరయ్యాడు. స్టేడియంకు ప్రాక్టీస్ కోసం రాలేదు. దీంతో ఈ మ్యాచ్‌లో ధోనీ ఆడడం అనుమానంగా మారింది. అయితే మ్యాచ్‌లో మాత్రం ధోనీ ఆడతాడని సమాచారం. తాజా మ్యాచ్ చెన్నై కంటే కేకేఆర్‌కు అత్యంత కీలకం. ఎందుకంటే చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ఐపీఎల్-2025 నుంచి నిష్క్రమించింది. ప్లే ఆఫ్స్ అవకాశాలను కోల్పోయింది. పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానంలో ఉన్న చెన్నై ఇక ఈ టోర్నీలో నామమాత్రంగానే ఆడుతోంది. కోల్‌కతా జట్టులో చక్కటి సామర్థ్యం గల బ్యాటర్లు ఉన్నా వారు ఫామ్ కోల్పోయి తంటాలు పడుతున్నారు. సునీల్ నరైన్, గుర్బాజ్, వెంకటేష్ అయ్యర్, రింకూ సింగ్ పరుగులు చేయడంలో తడబడుతున్నారు. రహానే, రఘువంశీ, రస్సెల్ మాత్రమే పరుగులు చేస్తున్నారు. మరోవైపు వరుణ్ చక్రవర్తి, సునీల్ నరైన్, హర్షిత్ రానా, వైభవ్ అరోరాతో కూడిన బౌలింగ్ విభాగం పటిష్టంగా కనబడుతోంది. ఇక, సీఎస్కేలో ఒక్క ఆటగాడు కూడా చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్‌లు ఆడడం లేదు. కేవలం ధోనీ క్రేజ్ మీదనే ఆ టీమ్ పయనం సాగిస్తోంది. ఇటీవలి మ్యాచ్‌ల్లో ఆయుష్ మాత్రే, రవీంద్ర జడేజా, సామ్ కర్రన్ పరగులు చేశారు. బ్యాటింగ్‌తో పోలిస్తే బౌలింగ్ విభాగం కాస్త ఫర్వాలేదనే చెప్పాలి.

### తుది జట్లు:

కోల్‌కతా నైట్ రైడర్స్ (అంచనా): సునీల్ నరైన్, రహ్మానుల్లా గుర్బాజ్, అజింక్య రహానే, రఘువంశీ, వెంకటేష్ అయ్యర్, రింకూ సింగ్, ఆండ్రూ రస్సెల్, పావెల్, అనుకూల్ రాయ్, హర్షిత్ రానా, వైభవ్ అరోరా చెన్నై సూపర్ కింగ్స్ (అంచనా): ఆయుష్ మాత్రే, షేక్ రషీద్, సామ్ కర్రన్, రవీంద్ర జడేజా, బ్రెవిస్, శివమ్ దూబే, దీపక్ హుడా, ధోనీ, పతిరణ, నూర్ అహ్మద్, ఖలీల్ అహ్మద్

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710